# వరంగల్ వార్త

వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు

మంగళవారం 20, డిసెంబర్ 2022 | 16 పేజీలు


## ప్రజావాణీలో వచ్చిన వినతులను పరిష్కరించాలి



2లో...





విద్యార్థుల్లో మానవ విలువలను పెంపొందించే దిశగా

# కృషి చేయాలి

**నోబెల్ శాంతి బహుమతి గ్రహీత కైలాస్‌సత్యార్థి**

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** విద్యార్థులు చిన్నప్పటి నుండే మానవ విలువలను పెంపొందించే దిశగా కృషి చేయాలని నోబెల్ శాంతిబహుమతి గ్రహీత కైలాస్‌సత్యర్థి అన్నారు. సోమవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో దాదాపు యాబై వేల మంది విద్యార్థులచే నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కైలాస్‌సత్యర్థి విద్యపై ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఈ ప్రపంచంలో నిజమైన హీరోలు విద్యార్థులే.. చిన్నారులే అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికిని గౌరవించే విధంగా మానవ విలువలను పెంపొందించే దిశగా ఆలోచనలు చేయాలని ఆయన అన్నారు.



2లో...

మార్చి 15 నుండి ఇంటర్మీడియెట్

# వార్షిక పరీక్షలు

**ఉత్తర్వులు జారీ చేసిన ఇంటర్ బోర్డు**



2లో...

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త, డిసెంబర్ 19**

ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షలు 2023, మార్చి 15 నుండి నిర్వహించనున్నట్లు సోమవారం ఇంటర్ బోర్డు అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. మార్చి 15న ప్రథమ సంవత్సరం తెలుగు, 16న ది ్వతీయ సంవత్సరం తెలుగు పరీక్ష నిర్వహించనున్నారు. 17న ఇంగ్లీష్ -1, 18న ఇంగ్లీష్ పేపర్ - 2, 20న, గణితం పేపర్ - 1ఎ, బోటనీ పేపర్-1, పొలిటికల్ సైన్స్ పేపర్-1, 21న గణితం పేపర్ - 2ఎ, బోటనీ పేపర్ - 2, పొలిటికల్ సైన్స్ పేపర్ - 2, 23న గణితం పేపర్ - 1బి, జువాలజి పేపర్ -1, హిస్టరీ పేపర్ - 1, 24న గణితం పేపర్-2బి, జువాలజి పేపర్-2, హిస్టరీ - 2, 25న ఫిజిక్స్ పేపర్-1, ఎకనామిక్స్ పేపర్ - 1, 27న ఫిజిక్స్-2, ఎకనామిక్స్ పేపర్ - 2, 28న కెమిస్ట్రీ పేపర్ - 1, కామర్స్ పేపర్ - 1, 29న కెమిస్ట్రీ పేపర్ - 2, కామర్స్ పేపర్ - 2 నిర్వహించనున్నారు.



పశువుల రాకెట్ ..

# గుట్టురట్టు

- ఛత్తీస్‌ఘడ్ నుండి హైద్రాబాద్‌కు పశువుల అక్రమ రవాణా
- లారీ వలె ఉన్న కంటైనర్‌లలో రహస్యంగా పశువుల తరలింపు
- హైవే రోడ్డు వెంబడి యద్ధేచ్ఛగా సాగుతున్న అక్రమ రవాణా
- దొరికితే దొంగలు .. దొరకకుంటే దొరల వలనే వ్యాపారం
- మూడు పువ్వులు .. ఆరుకాయలుగా సాగుతున్న పశువుల తరలింపు దందా
- పొరుగు రాష్ట్రాల నుండి జిల్లాలు దాటి మహానగరాల ఖబేలాలకు
- పక్కా సమాచారంతో పశువుల తరలింపును అడ్డుకున్న పోలీసు అధికారులు

తాడ్వాయి, ప్రభాతవార్త : కొందరు వ్యక్తులు పొరుగు రాష్ట్రాలలో పశువులను రైతుల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్న ఉదంతాన్ని తాడ్వాయి పోలీసులు పట్టుకుని గుట్టురట్టు చేశారు. పక్కా సమాచారంతో కంటైనర్‌లో చాలా పశువులు, దుక్కిటెద్దులు, దూడలు తరలిపోతుండగా తాడ్వాయి సమీపంలోకి రాగానే చాకచక్యంగా అడుకున్నారు. భారీ బరువుతో ఉన్నటువంటి కంటైనర్‌ను మిషన్ సహాయంతో తాడ్వాయికి తరలించారు. అందులో రెండు క్యాబిన్‌లలో దూడలు, దుక్కిట్టెదులు, తాళ్ళతో కాళ్ళను కట్టేసి ఉన్నాయి.

2లో...

టెన్త్‌లో వందశాతం ఫలితాలు సాధించి జిల్లాను

# మొదటిస్థానంలో నిలపాలి

**జిల్లా విద్యాశాఖాధికారి కె.రాము**



**జనగామ టౌన్, డిసెంబరు19 ప్రభాతవార్త** : పదవ తరగతిలో విద్యార్థులు వందశాతం ఫలితాలు సాధించి జనగామ జిల్లాను మొదటిస్థానంలో నిలిపేవిధంగా ఉపాధ్యాయులు సైనికుల్లా పనిచేయాలని జిల్లా విద్యాశాఖాధికారి కె.రాము సూచించారు.

ప్రభుత్వాలు మారుతున్నాయ్..

# పాఠశాలలు మారవా..?



**పాఠశాలల అభివృద్ధికి పథకాలు అమోఘం.. అభివృద్ధి శూన్యం**

**శాయంపేట, డిసెంబరు 19 ప్రభాతవార్త :** పాఠశాలలు రేపటి దేశ భవిషనయత్‌కు దివిటీలు లాంటివి. ఒక విద్యార్థికి ప్రాథమిక విలువలు నేర్చుకునేది ఇక్కడే. అతడు ఏ గమ్యం వైపు వెళ్లాలి.. ఎటువంటి కెరీర్‌ను ఎంచుకోవాలి అనే అంశాలన్నింటికీ ఇక్కడే రూట్స్ మొదలవుతాయి. పాఠశాల విద్య వ్యక్తులపై, సమాజంపై ఊహించని ప్రభావం చూపుతుంది. ఇంతాలా విద్యార్థులను తీర్చిదిద్దే పాఠశాలలు ప్రభుత్వాలు మారుతున్నా.... వాటి రూపురేఖలను మాత్రం మార్చుకోలేకపోతున్నాయి.




2లో...

# ప్రభుత్వాలు మారుతున్నాయ్... పాఠశాలలు మారవా..?

మొదటి పేజీ తరువాయి...

నేతలు ఎన్నికల్లో హామీలు తప్ప ఆ తరువాత ఐదేళ్లు వాటిని పట్టించుకునే నాథుడే కనిపించడం లేదు. ఇక మండలంలో పాఠశాలల పరిస్థితి వర్ణణాతీతంగా తయారైంది. అక్కడి విద్యను నేర్చుకునే ప్రాథమిక హక్కును కూడా కోల్పోయే ప్రమాదంలోకి కనీస సౌకర్యాలు, వసతులు లేని పాఠశాలలు నెట్టివేసేలా కనిపిస్తున్నాయి... హన్మకొండ జిల్లా శాయంపేట మండలంలో దయనీయంగా మారిన పాఠశాలలపై వార్త స్పెషల్ ఫోకస్.

హన్మకొండ జిల్లా శాయంపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు ప్రభుత్వ పరిధిలో ఉంటాయి.. పరిస్థితి ప్రస్తుతం దుర్బరంగా తయారైంది. వీటిలో ముందుగా చెప్పుకోవాల్సింది నేరేడుపల్లి, వసంతపూర్, కాట్రపల్లి ప్రభుత్వ పాఠశాలలతో... ఇక్కడ విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీకావు... శాయంపేట జిల్లాపరిషత్ బాలుర పాఠశాలలో ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు 70మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తుంటారు. ఈ స్కూల్‌గేట్‌ను, పాఠవాల బోర్డును రోడ్డు విస్తీర్ణత కోసం తొలగించి సుమారు ఆరునెలలు కావస్తున్నా ఇప్పటివరకు మరమ్మతులు చేయకపోవడంపై విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలు రోడ్డు దాటాలంటే ఆందోళన చెందుతున్నారని గ్రామస్తులు వారిని పాఠశాలకు పంపించాలంటేనే భయపడుతున్నారు. స్కూల్ ప్రారంభం నుంచి ఇక్కడ విద్యార్థులు ఇబ్బందులను ఎదుర్కొంటూనే ఉన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి గేట్‌ను పునః నిర్మించాలని, అదేవిధంగా స్కూల్ బోర్డు ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రుల తెలుపుతున్నారు. చదువుకునేందుకు ఇబ్బందులు ఎదుర్కోవడమే కాక నానా ఇబ్బందులు పడుతున్నారని, పాఠశాలలో వసతులు కూడా అంతంత మాత్రంగానే ఉంటాయని, పాఠశాల గదులు దయనీయ పరిస్థితిలో నెలకొందన్నారు. చాలీచాలని బాత్రూమ్‌లు ఉండడంతో పక్కనే ఉన్న ఖాళీ ప్రదేశంలో కాలకృత్యాలు తీర్చుకుంటున్నారు. పాఠశాలల్లో ఇంచుమించు ఇటువంటి పరిస్థితులే ఉన్నాయి.

-సమస్యలతో సతమతం కాట్రపల్లి వసంతపూర్ పాఠశాలలు..: స్కూల్ బిల్డింగ్స్ సరిగా లేక ఉపాధ్యాయులు ఆరుబయట వరండాలలో చదువు చెబుతుంటారు. అంతేగాక స్కూల్ భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో ఎటువైపు నుంచి పెచ్చులు ఊడి మీదపడతాయో అని విద్యార్థులు నిత్యం భయంతో క్లాసులు వినాల్సిందే. కాట్రపల్లి పాఠశాల ఆవరణలో ప్రమాదకరంగా పెద్దబావి ఉంది. బావిమీద ఎలాంటి కప్పుగానీ చుట్టు కంచే గాని లేవు. పిల్లలు ఆడుకుంటు బావివద్దకు వెళ్లితే ఊహించలేని ప్రమాదం జరిగే అవకాశం ఉంది. మరోవైపు సరైన సదుపాయాలు లేకపోవడంతో చదువుకునేందుకు ఇబ్బందులు ఎదుర్కోవడమే కాక విద్యార్థులు నానా యాతనలు పడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. పాఠశాలలో గదులు సరిగా లేకపోవడం, ఆరుబయట చెట్లకింద పాఠాలు, పాఠశాల పైకప్పు శిథిలావస్థకు చేరిన రేకుల రూమ్‌లోనే కొన్నిసార్లు విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నారు. మరుగుదొడ్లకు సరిగా తలుపులు లేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వాలు, విద్యాశాఖ అధికారులు సరైన దృష్టితో పట్టించుకుంటే తప్ప ఈ భావిభారత పౌరుల కష్టాలు తీరే పరిస్థితులు కనిపించడం లేదు.

**-పాఠశాలకు గేట్‌పనులు పూర్తిచేయాలి..: వెంకటేశ్వర్లు (బాయ్స్‌హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు)**

రోడ్డు విస్తీర్ణత పనులకోసం స్కూల్ నేమ్ బోర్డు, గేట్ తొలగించి సుమారు ఆరునెలలు కావస్తుంది. మేము రోడ్డు కాంట్రాక్టర్‌కు సంబంధించిన అధికారులకు గ్రామసర్పంచ్ విద్యాకమిటీ చైర్మన్‌లకు చాలాసార్లు చెప్పడం జరిగిందని, స్కూల్‌కు వచ్చే క్రమంలో వాహనాల రద్దీ ఎక్కువగా ఉండడంతో పిల్లలు భయపడుతున్నారని, పిల్లలు వెళ్లే సమయంలో ఉపాధ్యాయులు రోడ్డుకు ఇరువైపులా నిల్చొని విద్యార్థులను రోడ్డు దాటేంత వరకు వేచి ఉంటారన్నారు. రోడ్డుకు ఇరువైపులా స్పీడ్‌బ్రేకర్లు వేస్తే బాగుంటుందని, తరగతిగదులు, పాఠశాల బోర్డు, గేట్ గ్రామపంచాయతీ నుంచి రావాల్సిన పారిశుధ్య కార్మికులు వారానికి ఒకసారి రావడంతో చెత్తాచెదారం పేరుకపోయి ఉంటుందని, మేమే క్లాస్‌రూములు శుభ్రం చేసుకుంటున్నామని, వారానికి రెండుసార్లు లేదా మూడుసార్లు వస్తే బాగుంటుంది.

**ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు..: మహమ్మద్ అబ్దుల్లా(బాయ్స్ హైస్కూల్ విద్యాకమిటీ చైర్మన్)**

కాంట్రాక్టర్‌కు సంబంధిత అధికారులకు ఉపసర్పంచ్ దైనంపల్లి సుమన్ గేట్ తొలగించే ముందు చైర్మన్ అయిన తనకు గానీ లేదా హెడ్‌మాస్టర్ అనుమతి గానీ తీసుకోకుండా నేను మీకు మాట ఇస్తున్నాను పాఠశాల గేట్‌ను త్వరగా పునరుద్ధరిస్తానని చెప్పాడు. ఏడునెలలు అవుతున్నప్పటికీ గేటు పునరుద్ధరింకపోవడంపై పిల్లల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈనెల పేరెంట్స్ మీటింగ్‌జరిగిన రోజు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాఠశాలకు సంబంధించిన గేట్, బోర్డు అడిగారు. వారితో రెండుసార్లు జడ్పీచైర్‌పర్సన్ దృష్టికి తీసుకెళ్లాలని చెప్పడం కూడా జరిగింది. ఇప్పటికైనా జడ్పీచైర్‌పర్సన్ చొరవ తీసుకుని త్వరగా పునరుద్ధరించాలి.



# విద్యార్థుల్లో మానవ విలువలను పెంపొందించే దిశగా కృషి చేయాలి

మొదటి పేజీ తరువాయి...

హిందు, ముస్లిం, క్రిస్టియన్, భేదభావం లేకుండా అందరు కలిసికట్టుగా, భేద భావం లేకుండా అందరూ కలిసికట్టుగా చదువకోవాలని ముందుకు రావాలని ఆయన అన్నారు. సమాజంలో ప్రతి విద్యార్థి ఆడ, మగ తేడా లేకుండా చదువుకోవడానికి హక్కు ఉందని కాబట్టి ఎక్కువ కులం తక్కువ కులం మతం భేదం లేకుండా ఉండాలని అన్నారు. ఎవరి ఒంట్లో అయినా ఎర్రటి రక్తమే ఉంటుందని ఆ రక్తము కులానికొక రంగు ఉండదని స్పష్టం చేశారు. విద్యార్థులందరు కలిసి మెలిసి ఉండే విధంగా మానవ విలువలకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా ఎదగాలని అన్నారు. దేవంలో వనరుల కొరత లేదని, అన్నారు. నీరు ఆహారం ఏ ఒక్కరు వృదా చేయరాని అన్నారు. పేద పిల్లలు ఇంకా కలుషిత నీరే తాగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను జర్మనీలో ఒక నోబెల్ ప్రైజ్ విజేతను కలిసి షేక్ హ్యాండ్ తీసుకోవడం జరిగిందని ఆ స్ఫూర్తితో తను సామాజిక సమస్యలపై పోరాట ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి నిర్భంద విద్య ఉండాలని ఈ దిశగా ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. విద్యార్థులు కలలు కంటే సరిపోదని..ఆ కలలు సకారం అయ్యేందుకు తగిన కృషి చేయాలని అన్నారు. ఆడపిల్లలు ఎక్కువ ఉన్న కుటుంబంలో బాల్య వివాహాలు ఇప్పటికీ జరుగుతున్నాయని ఈ పరిస్థితి గ్రామీణ ప్రాంతంలో ఎక్కువగా ఉంది అని అన్నారు. బాలల హక్కులపై చట్టాలను మరింత కఠినం చేయాలని అన్నారు. చిన్నారులు సాధారణంగా ప్రశ్నించే తత్వం అవడుతుంది. ప్రశ్నించే తత్వను తల్లిదండ్రులు, గురువులు ప్రోత్సాహించాలని అన్నారు. విద్యార్థులు సమాజం కోసం ఆలోచించాన్నారు. దేశం ఒక్కటే ప్రజలంతా ఒక్కటే అని అన్నారు. కుల, మతాల, ధనిక, పేదలకు అతీతంగా అందరు పాఠశాలలకు వెళ్లాలి, చదువుకోవాలని అన్నారు. విద్యార్థులు ఆత్మ విశ్వాసం కోల్పోవద్దని తెలిపారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం అధ్యక్షులు బి.వినోద్‌కుమార్ మాట్లాడుతూ భారత దేశంలో ఆర్టికల్ 21 ప్రకారంగా ప్రతి వ్యక్తి చదువుకే హక్కు ఉందని దీనిని తెలంగాణ రాష్ట్రంలో తూచా తప్పకుండా అమలు చేస్తున్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు విద్యార్థుల చదువు కోసం వెయ్యి పాఠశాలలను ప్రారంభించారని ఇందులో కులం, మతం బేదం లేకుండా అన్ని కులాల వర్గాల వారు చదువుకునే విధంగా పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు వరంగల్ జిల్లాకు ఇద్దరు నోబెల్ బహుమతి గ్రహీతలు వచ్చారని ఇందులో కాకతీయ విశ్వవిద్యాలయంలో గౌరవ డాక్టరేట్ కోసం మదర్ థెరిస్సా లాగా ప్రస్తుతం కైలాస్ సత్యార్థి ఈ గడ్డపై అడుగు పెట్టడం మన అందరికీ గర్వకరాణం అని ఆయన అన్నారు. పశ్చిమ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ చారిత్రాత్మకమైన వరంగల్ నగరానికి బాలల హక్కుల కోసం నిరంతరం పాటుపడి నోబెల్ శాంతి బహుమతి పొందిన కైలాస్ సత్యార్థి ఇక్కడికి రావడం మన అదృష్టమని ఆయన అన్నారు. సత్యార్థి ఫౌండేషన్ 86 వేల కిలో మీటర్లు ప్రయాణం చేసి 80 వేల మందికి విముక్తి కల్పించారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బాలల పరిరక్షణ జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సుందర్‌రాజ్, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ వరంగల్ జిల్లా కలెక్టర్లు రాజీవ్‌గాంధీహనుమంతు, గోపి, సీపీ రంగనాథ్, మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్య, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్వో వాసుచంద్ర, పీడీ డీఆర్‌డీఏ శ్రీనివాస్‌కుమార్, డీఈవోలు అహ్మద్‌పై, వాసంతి, డా.సుధాకర్, రవీందర్, డా.రాజేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజావాణి గిరిజన దర్బార్‌లో పలు సమస్యలు పరిష్కరించాలని పీవోకు వినతి

**ఏటూర్‌నాగారం, డిసెంబర్ 19, ప్రభాతవార్త:** స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో ప్రజావాణి గిరిజన దర్బార్ కార్యాక్రమాన్ని సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలు సమస్యలపై గిరిజనులు వినతిపత్రాలు అందజేయడం జరిగిందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అంకిత్ (ఐఎఎస్) అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని హార్టీ కల్చర్ విభాగంలో వివిధ విభాగంలో ఏపీవో/ హెచ్ఎఫ్‌సీ/ హెచ్‌టిఏలుగా 20 సంవత్సరాల నుంచి వివిధ మండలాల్లో మామిడి మొక్కల పెంపకం చేపట్టామని మాకు గతంలో పనిచేసిన జీతాలు కూడా రాలేదని దీని కారణంగా కుటుంబ పోషన గడవక దయనీయ స్థితిలో ఉన్నామని మా యందు దయ వుంచి ఏపీవో/ హెచ్ఎఫ్‌సీ/ హెచ్‌టిఏల లను మేనేజర్స్ - ఎంసీసీ డీఆర్‌డీఏ లోకి బధిలీ చేసి మా కుటుంబాలను ఆదుకోవాలని వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఏపీవో నర్సింహారావు, హెచ్‌ఆర్‌సీ పుల్లమ్మ నాయక్, హెచ్‌ఆర్‌సీ కృష్ణారావు తదితరులున్నారు. అలాగే ములుగు జిల్లా, వాజేడు మండలం, సుందరయ్య నగర్ కాలనీకి చెందిన ఓ గిరిజన కుటుంబానికి చెందిన మాదరి ప్రశాంతితండ్రి సమ్మయ్య ఏఎన్ఎం కోర్సు పూర్తి చేసి ఉత్తీర్ణత సాధించానని, ప్రస్తుతం నిరుద్యోగిగా ఉన్నాననినా యందు దయుంచి ఏఎన్ఎం ఉద్యోగవకాశం కల్పించాలని పీవోకు వినతిపత్రం అందజేయడం జరిగింది. అలాగే మంగపేట మండలం, చింత కుంట గ్రామం నుంచి ఓ గిరిజన రైతులుతమ పొలాలకు గిరి వికాస్ పథకం నుంచి రెండు బోర్లు మంజూరు చేయాలని కోరుతూ కొమరం చంద్రకళ, బాబురావు, కొమరం నర్సింహారావులు వినతిపత్రం అందజేయడం జరిగింది.పీవో అంకిత్ స్పందిస్తూ పై సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పీవో తెలిపారు.

# పశువుల రాకెట్ .. గుట్టురట్టు

మొదటి పేజీ తరువాయి...



కూలీల సహాయంతో కంటైనర్ నుండి బయటకు తీయించారు. లారీ డ్రైవర్ వాహనాన్ని వదిలి పారిపోగా చాకచక్యంతో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. మరో వ్యక్తి ద్వారా విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఛత్తీస్‌ఘడ్, ఒడిస్సా నుండి కంటైనర్‌లలో భారీ ఎత్తున పశువులు తరలించి హైద్రాబాద్ వంటి మహానగరాలకు తరలించి అక్కడలోని ఖబేలాలలో విక్రయిస్తున్నట్లు తెలిసింది. దీనిని బట్టి చూస్తే ఇలాంటి కంటైనర్‌లు ప్రతి రోజు చాలా వెళ్తున్నట్లు బయటపడింది. దొరికితే దొంగలు, లేకుండా దొరలు అనే చందంగా వ్యాపారం సాగిస్తున్నారు. ఈ వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగిస్తూ లక్షలాది రూపాయలను సొమ్ము చేసుకుంటుంన్నట్లు తెలుస్తుంది. పొరుగున గల ఛత్తీస్‌ఘడ్, ఒడిస్సా, తూర్పుగోదావరి జిల్లా, కర్ణాటక రాష్ట్రాలలోని గ్రామాలలో ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కొనుగోలు చేస్తూ పట్టణాలకు చెందిన బడాబాబులు ఈ వ్యాపారం చేస్తున్నారు. మహానగరాలలోని ఖబేలాలకు తరలిస్తున్నారు. కటింగ్ కేంద్రాలలో వాటిని అమ్ముతూ మాంసాన్ని ఎగుమతి చేస్తున్నట్లు తెలుస్తుంది. తాడ్వాయి ఎస్సై వెంకటేశ్వరరావు, పసరా సీ.ఐ శంకర్ ఆధ్వర్యంలో పశువుల కంటైనర్‌ను పట్టుకుని పశువుల అక్రమదందా రాకెట్‌ను గుట్టు రట్టు చేశారు. పట్టుకున్న పశువులను సురక్షితంగా పంపించుటకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తుంది.

# టెన్త్‌లో వందశాతం ఫలితాలు సాధించి జిల్లాను మొదటిస్థానంలో నిలపాలి

మొదటి పేజీ తరువాయి...



**జనగామ టౌన్, డిసెంబరు19 ప్రభాతవార్త:** పదవ తరగతిలో విద్యార్థులు వందశాతం ఫలితాలు సాధించి జనగామ జిల్లాను మొదటిస్థానంలో నిలిపేవిధంగా ఉపాధ్యాయులు సైనికుల్లా పనిచేయాలని జిల్లా విద్యాశాఖాధికారి కె.రాము సూచించారు. జిల్లాకేంద్రంలోని ఏకశిల బీఈడీ కళాశాలలో సోమవారం జిల్లా విద్యా సమీక్షా సమావేశానికి జిల్లా మానిటరింగ్ అధికారి బి.శ్రీనివాస్ అధ్యక్షత వహించగా డీఈవో రాము ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మన జిల్లా విద్యార్థులు చురుగ్గా విద్యావికాసానికి గాను ఉపాధ్యాయులు అందుకు అనుగుణంగా పాఠ్యాంశ భోధనలో మెళకువలు పాటించాలన్నారు. సమిష్టి కృషిఫలితంగానే పదవతరగతి ఫలితాలలో మొదటి ర్యాంకులో నిలుపాలని ఈసందర్భంగా ఆదేశించారు. అలాగే ఈనెల 28వ తేదీన ప్రతీ మండలంలో టీఎల్ఎం మేళాలు నిర్వహించాలని ఆదేశించారు. ఎఫ్ఎల్ఎన్-3లో బబుల్స్ ఆధారంగా విద్యార్థులను అందుకు సన్నద్ధం చేయాలని కోరారు. ఒక ప్రణాళికాబద్ధంగా బోధనాభ్యాసన ప్రక్రియలు నిర్వహించేలా ఉపాధ్యాయులు దృష్టిసారించాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో కోర్సు కోఆర్డినేటర్ మల్లికార్జున్, డీసీఈబీ సెక్రటరీ చంద్రభాను, ఎంఈవో భగవాన్, ఎ.శ్రీనివాస్, ఎంఎన్‌వోలు, సీఎన్‌వోలు, ఎఫ్ఎల్ఎన్ ఆర్టీలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణీలో వచ్చిన వినతులను పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాయి...

**భూపాలపల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రజల సమస్యల పరిష్కారం కొరకు ప్రజావాణి కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు, వాటిని సత్వరమే పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన 14 ధరఖాస్తులను స్వీకరించారు. ప్రజల నుండి వచ్చిన సమస్యలను సంబందిత అధికారులు పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల నుండి వచ్చిన ధరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో వెంటనే పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు.




## నిరుపేదలకు వరం సీఎం సహాయనిధి

*రాయపర్తి, డిసెంబర్ 19, ప్రభాతవార్త*



నిరుపేదలకు సీఎం సహాయనిధి వరం లాంటిదని ఎంపిపి జినుగు అనిరెమడ్డి అన్నారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో జయరాంతండా, ఆరెగూడెం గ్రామాలకు చెందిన లబ్ధిదారులు జీ. సుందర్ 18వేలు, వై.నర్సయ్యలకు 35వేలు అందించారు. సీఎం రిలీఫ్‌ఫండ్ నుండి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల ఆరోగ్యానికి అండగా నిలుస్తూ వారి ఆర్థిక స్వాలంబనే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసిఆర్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూసు మధు, గుగులోతు రవి, పెండ్లి సుధాకర్, భూక్య భద్రు, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

*రాయపర్తి, డిసెంబర్ 19, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి అండ్ ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఇటీవల వివాహాలు అయిన ఏకేతండా గ్రామానికి చెందిన లబ్ధిదారులు ఎం.క్రాంతి, హలావత్ ఆగమ్మలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణలక్ష్మి పథకం నుండి మంజూరి అయిన ఒక లక్ష నూట పదహారు రూపాయల విలవ గల చెక్కులను ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్‌లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఏకేతండా సర్పంచ్ మూడు రంగమ్మ, ఎంపిటిసి మునవత్ వెంకన్న, ఉపసర్పంచ్ మునావత్ రవి, మండల పార్టీ నాయకులు పరుపాటి రవీందర్‌రెడ్డి, సంకినేని ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన

*రాయపర్తి, డిసెంబర్ 18, ప్రభాతవార్త*



మండలంలోని కొండూరు గ్రామంలో పదిలక్షల రూపాయల వ్యయంతో మంజూరైన ఐకేపి మహిళా సంఘాల నూతన భవనం నిర్మాణ పనులకు సర్పంచ్ కర్ర సరిత రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, కోలన్‌పల్లి పిఎసిఎస్ చైర్మన్ జక్కుల వెంకట్‌రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మదు, ఎంపిటిసి చిర్ర ఉపేంద్ర, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండె రామస్వామి, ఉపసర్పంచ్ కొమ్ము రాజు, మండల నాయకులు, పొలినేని శ్యామ్‌రావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు దేశబోయిన ఉపేందర్, పిఎసిఎస్ డైరెక్టర్లు సోమన్న, రైతుబంధు డైరెక్టర్ రోజరాణి, పార్టీ ముఖ్య నాయకులు పులి సోమయ్య, పుల్లా ఎల్లగౌడ్, కసరం రామ్‌రెడ్డి, కల్పగిరి ఎల్లయ్య, నెరేళ్ల రాములు, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు

*మహముత్తారం, డిసెంబర్ 19, ప్రభాతవార్త*



తెలంగాణ గ్రామీణ బ్యాంకు మహముత్తారం శాఖ మేనేజర్ తిప్పని సంతోష్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా మేనేజర్ సంతోష్ మాట్లాడుతూ..18సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతాను ఉపయోగించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ పియంజేబివై, 436, పిఎంఎస్‌బివై 20రూపాయలతో చేసుకొని ప్రమాదవశాత్తు మరణించినప్పుడు 40,000/- సదుపాయం పొందవచ్చునని తెలియజేశారు. ప్రతి ఒక్క రైతు తాను తీసుకున్న క్రాఫ్ లోన్‌ను పెండింగ్ పెట్టకుండా సకాలంలో రెన్యూవల్ చేసుకోవాలన్నారు. బంగారంపై తక్కువ వడ్డీ రుణాన్ని పొందవచ్చున్నారు. పాత మొండి బకాయిలు ఉన్నవారు వెంటనే కట్టుకోవాలని వివరించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మొక్క రాజేశ్వరి, విఓఏ తిర్రి స్వప్న, విఓ అధ్యక్షురాలు సునీత, బ్యాంకు సిబ్బంది రాజు, వార్డు సభ్యులు, రైతులు, కళా బృందం యం.శివ, గిరిబాబు పాటలతో పొదుపు సంఘాలు ఎలా చేసుకోవాలో మ్యాజిక్ రూపంలో గ్రామస్థులందరికీ చూపించారు.

## ప్రజాదివస్‌లో వినతుల స్వీకరణ

*భూపాలపల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త*



ప్రజల పిర్యాదులను సత్వరమే విచారణ చేపట్టి న్యాయం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజాదివస్ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన 18 పిర్యాదులను స్వీకరించిన ఎస్పీ సంబందిత అధికారులకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. శాంతిభద్రతలకు సంబందించిన సమస్యల పరిష్కారంకు పోలీస్ శాఖ కృషి చేస్తుందని ఈ సందర్భంగా వెల్లడించారు.

## కార్మిక నాయకునికి ఎమ్మెల్యే పరామర్శ

*భూపాలపల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త*



తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం భూపాలపల్లి ఏరియాలోని సీనియర్ నాయకుడు రత్నం సమ్మిరెడ్డి తల్లి రత్నం లక్ష్మి ఇటీవల మృతి చెందగా సోమవారం ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించారు. రత్నం సమ్మిరెడ్డి ఇంటికి పోయిన ఎంఎల్ఎ రత్నం లక్ష్మి మృతికి సంతాపం తెలిపి ప్రగాడ సానుభూతిని ప్రకటించారు. ఆయన వెంట భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, టిఆర్ఎస్ పట్టణ అద్యక్షుడు కటకం జనార్ధన్ ఉన్నారు.

## రౌడీషీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలి

**-అసాంఘీక కార్యక్రమాలకు అప్పడితే**

**పిడీ యాక్టు నమోదు చేస్తాం**

**-గణపురం ఎస్ఐ మ్యాక అభినవ్**

*గణపురం, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

రౌడీషీటర్లు అందరూ మంచి సత్రప్రవర్తన కలిగి ఉండాలని గణపురం ఎస్ఐ మ్యాక అభినవ్ అన్నారు. సోమవారం పోలీస్ స్టేషన్‌లో మండలంలోని రౌడీసీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించి, ప్రస్తుతం వారు చేస్తున్న వృత్తి వివరాలను సేకరించారు. ఈసందర్భంగా రౌడీషీటర్లతో ఎస్ఐ మాట్లాడుతూ..రౌడీషీటర్లు అందరూ సత్రప్రవర్తన కలిగి ఉండాలని, వారందరి పైన ఎల్లప్పుడూ పోలీసు నిఘా ఉంటుందని తెలిపారు. గ్రామాలలో ఎలాంటి చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలు చేయరాదని, ఎలాంటి గొడవలలో తల దూర్చరాదని, చట్టాన్ని చేతిలోకి తీసుకున్నట్లయితే వారిపైన అవసరమైతే పీడి యాక్టు ఓపెన్ చేస్తామని హెచ్చరించారు.



## సబ్బండ కులాలు ఏకమై స్వరాజ్యాన్ని నిర్మించుకుందాం

**-డిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు**

**డా.విశారధన్ మహరాజ్**

*మొగుళ్లపల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త*



సబ్బండ కులాలు ఏకమై తమ స్వరాజ్యాన్ని నిర్మించుకోవాలని డిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు డా.విశారధన్ మహరాజ్ అన్నారు. సోమవారం మండలంలోని పర్లపల్లి, పెద్ద కోమటిపల్లిచ అకినపల్లి, ఇప్పలపల్లి, పోతగళ్ళు, కోర్కిశాల, ముల్కలపల్లి, మొగుళ్లపల్లి గ్రామాలలో కొనసాగింది. పాదయాత్రలో భాగంగా ఆయా గ్రామాల్లో డిఎస్‌పి జెండా దిమ్మెలు, శిలాఫలకాలను ఆవిష్కరించారు. బిసీ, ఎస్సీ, ఎస్టీలు రాష్ట్రాన్ని, దేశాన్ని పరిపాలించినప్పుడే ఆవర్గాల ప్రజల జీవితాల్లో గొప్ప మార్పులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో డిఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి రమేష్, రాష్ట్ర సభ్యుడు మంద రమేష్, జిల్లా అధ్యక్షుడు రవీందర్ మహరాజ్, మొగుళ్లపల్లి మండల అధ్యక్షుడు లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు కుమార్, మండల కార్యదర్శి హరీష్, గౌడ సంఘం నాయకులు రాజు గౌడ్, బిసీ, ఎస్సీ, ఎస్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఇండ్ల స్థలాలు ఉన్న నిరుపేదలకు

# ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షలు ఇవ్వాలి





### - కాజీపేట ధర్నాలో నాయిని

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ*

ఇండ్ల స్థలాలు ఉన్న నిరుపేద ప్రజలకు ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షలు ఇవ్వాలని కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. కాజిపేట చౌరస్తాలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొంత ఇంటి స్థలం ఉంటే ఇల్లు కట్టుకోవడానికి ఐదు లక్షల రూపాయలు ఇస్తానని ఎన్నికల ముందు హామి ఇచ్చారు. కేసిర్ మూడు రోజులు వరంగల్‌లో ఉండి అల్లుడు బిడ్డ ఇంటికి వస్తే ఎలా ఉంటారు ఇబ్బంది అవుతదని మేము డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్మాని అన్నారు. ఎన్నికలు అయిపోయాయి. మరి కేసిఆర్ ఐదు లక్షలు ఇచ్చారా, డబల్ బెడ్‌రూమ్ ఎవరికైనా ఇచ్చారా అన్ని ప్రశ్నించారు. ఇంత వరకు ఆ హామీని నెరవేర్చలేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని మరిచి ఇప్పుడేమో రాష్ట్ర మంత్రి హరీష్‌రావు సాక్షాత్తుగా అసెంబ్లీలో అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర వ్యాప్తంగా 4లక్షల మందికి డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం కొరకు ఒక్కొక్కరికి మూడు లక్షలు, నియోజకవర్గానికి మూడు వేల మందికి

కే టా ం ు స్తా వ ు ని

ప్రకటిస్తాడు. అందికూడా ఇంత వరకు ఏ ఒక్కరికి ఇవ్వలేదని, కేసిఆర్ అన్ని జూట మాటలే అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హాయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ఇందిరమ్మ లబ్ధిదారులను గుర్తించి పార్టీలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించిన ఘనత కాంగ్రెస్ పార్టీది కాదా అన్నారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫేస్టోలో అర్హులైన ప్రతి పేద వారికి ఇండ్లు కట్టుకోవడానికి ఐదు లక్షలు ఇస్తామని పెట్టాం టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి 8 సంవత్సరాలు దాటింది. హన్మకొండ శ్రీదేవి మాల్ వెనుక కట్టిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఏ ఒక్కరికయినా ఇచ్చారా అన్నారు. ఈ రోజు ఇందిరమ్మ లేని ఇల్లు ఏదైనా గ్రామం ఉందా? ప్రతి గ్రామంలో ఎవరికి అడిగిన చెబుతారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది ఇందిరమ్మ ఇల్లు అని. ఎన్నికల ముందు ఒక మాట ఎన్నికల తర్వాత ఒక మాట ఈ రాష్ట్ర ప్రభుత్వానిదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం మాయ బాటలతో మభ్యపెడుతూ దాటవేసే ధోరణి అవలంభిస్తుందన్నారు. వందల కోట్ల రూపాయల జనం సొమ్ముతో విలాసవంతమైన ప్రగతి భవన్ కట్టుకోవచ్చు కానీ పేదోడికా అన్నారు. మన ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్‌కి మూడు విలాసవంతమైన భవనాలు ఉండొచ్చు పేదవాడికి రెండు పడకల గది కూడా ఉండవద్దా అన్నారు. పేద ప్రజలంటే అంత చులకనా? ప్రల ఓట్లతో గెలిచి ప్రజలను విస్మరిస్తున్న ఈ ముఖ్యమంత్రి ఎంఎల్ఏలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. మొద్దు నిద్ర పోతున్న ఈ ప్రభుత్వాన్ని నిద్రలేపి ఇండ్ల నిర్మాణం కోసం ఐదు లక్షలు ఇచ్చే వరకు కాంగ్రెస్ పార్టీ పక్షాన పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, వర్ధన్నపేట కోఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్ టిపిసిసి జనరల్ సెక్రటరి రవళి, కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా ఎస్సీ డిపార్టుమెంట్ చైర్మన్ డా. పెరుమాండ్ల రామకృష్ణ, ఆల్ఇండియా ప్రొఫేషనల్ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ డా.పులి అనిల్‌కుమార్, జిల్లా ఓబీసీ డిపార్టుమెంట్ చైర్మన్ బొమ్మతి విక్రం, గ్రేటర్ కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మీర్జా అజీజుల్లా బేగ్, సీనియర్ నాయకులు అంకూస్, మేకల ఉపేందర్, ఆరూరి సాంబయ్య, ఇప్ప శ్రీకాంత్, ఎవి రాజు సమత, గుంటి స్వప్న, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ చల్లవాసుదేవరెడ్డి, డివిజన్ అధ్యక్షులు పాలడుగుల అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి జీడబ్ల్యూఎంసీ ధర్నా

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*

సమస్యల పరిష్కారం కోసం జీడబ్ల్యూఎంసీ ముందు సీపీఎం ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. 15 రోజులలో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరించాలని మహాధర్నాలో సీపీఎం హనుమకొండ జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి డిమాండ్ చేశారు. జీడబ్ల్యూఎంసీ కార్యాలయం ముందు వేలాది మందితో రెండు గంటల పాటు సీపీఎం మహాధర్నా నిర్వహించింది. స్థానిక సమస్యలను పరిష్కరించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గత పది రోజుల నుండి 63 టీమ్ ద్వారా 600 మందికి పైగా కార్యకర్తలు, నాయకులు, కాలనీలలో ప్రజలు ఎదుర్కొటున్న సమస్యలు తెలుసుకోవడం జరిగిందని గ్రేటర్ వరంగల్ అభివృద్ధి కాకపోవడానికి కారణం ప్రధానంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేషన్‌కు ఇస్తనన్న నిధులు ఇవ్వకపోవడంతో అభివృద్ధిలో కుటుంబపడుతుంది. స్మార్ట్ సిటి, హృదయ్, అమృత్ పథకాల ద్వారా నగరాభివృద్ధికి 1000 కోట్లు ఇస్తామని చెప్పి కేవలం 246 కోట్లు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుందన్నారు. మిగిలిన 754 కోట్లు తక్షణమే విడుదల చేయాలని ఆయన హితువు పలికారు. కేసీఆర్ గ్రేటర్ వరంగల్‌కు 300 కోట్లు ప్రతి ఏటా కేటాయిస్తామని చెప్పారు. ఎన్ని నిధులు ఇచ్చారో మున్సిపాలిటీ పాలక మండలి శ్వేతా పత్రం విడుదల చేయాలని చక్రపాణి డిమాండ్ చేశారు. హనుమకొండ నగరంలో సమ్మయ్యనగర్, ఇంజనీర్స్ కాలనీ, వాజ్పాయ్‌కాలనీ, దీన్‌దయాల్‌నగర్, ప్రతి నగర్, నాగేంద్రనగర్, సూర్జిత్ నగర్, పులివేల్పుల భగత్‌సింగ్‌నగర్, పెద్దమ్మగడ్డ, జ్యోతిబసునగర్, ఫేజ్-1, ఫేజ్-2, కోమల్లకుంట, మడికొండ యంఎన్‌నగర్ మొదలైన కాలనీలలో వర్షం వస్తే నీట మునుగుతున్నాయన్నారు. 15 రోజుల్లో జాయింట్ మీటింగ్ పెట్టి సమస్యల పరిష్కారినికి కృషిచేస్తామని హామి ఇవ్వడంతో దర్నా విరమించారు. ఈ మహాధర్నా కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జి.ప్రభాకర్‌రెడ్డి, ఎం.చుక్కయ్య, టి.ఉప్పలయ్య, వీరన్ననాయక్, రాగుల రమేష్, గొడుగు వెంకట్, జీ.రాములు, డి.తిరుపతి, మంద సంపత్, డి.భానునాయక్, లేచేలా దీప, తోట్టి మల్లేషం తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## రేషన్‌బియ్యం తరలిస్తున్నవారిపై కేసు

*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు19 ప్రభాతవార్త :*

డివిజన్‌కేంద్రంలో ఘన్‌పూర్ అలాగే టాస్క్‌ఫోర్స్ పోలీసుల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న లారీని పట్టుకోవడం జరిగిందని ఏసీపీ రఘుచందర్ సోమవారం తెలిపారు. లారీలో సరఫరా చేస్తున్న సుమారు 7లక్షల విలువగల 220క్వింటాళ్ల పీడీఎస్ బియ్యంతోపాటు లారీని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ అక్రమ బియ్యాన్ని తరలిస్తున్న హన్మకొండకు చెందిన చింతల మహేందర్, మడికొండకు చెందిన కడమంచి రాజశేఖర్, తూర్పాటి



రామ స్వామి, మోటం రాజు, లారీ డ్రైవర్ హరి, కంటి రమేష్‌పై కేసు న మోదు చేయడం జరిగిం దని ఏసీపీ తెలిపారు. కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్, స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీలు జితేందర్‌రెడ్డి, డి.రఘుచందర్, సీఐ అల్లె రాఘవేందర్, టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ నిసార్‌పాషా, పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.




## వెయ్యి స్థంబాల ఆలయాన్ని దర్శించుకున్న కేలాష్‌సత్యర్థి



*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*

హన్మకొండ పర్యటనకు విచ్చేసిన నోబెల్ శాంతి బహుమతి గ్రహిత కూలాస్ సత్యర్థి చారిత్రాత్మక వెయ్యి స్థంబాల దేవాలయాన్ని దర్శించుకొని రుద్రేశ్వరునికి ప్రత్యేక పూజలను చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కైలాస్ సత్యార్ధికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయ మండపంలో పేద పండితుల ఆధ్వర్యంలో ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ విశిష్టతను ప్రధాన అర్చకులు వివరించారు. 11వ శతాబ్ధంలో కాకతీయ రాజైన రుద్రదేవునిచే నిర్మించబడిన ఈ త్రికుటాలయం కాకతీయ శిల్పకళాశైలికి నిదర్శనమని అర్చకులు కూలాస్ సత్యర్ధికి వివరించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో కాసేపు చిన్నారులతో కలివిడిగా మెలిగారు. వారితో కలిసి పోటీలో దిగారు.

## కబడ్డీ(మహిళ) టోర్నమెంట్ కేయూ జట్టు ఎంపిక



*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 19 ప్రభాతవార్త :*

ఈనెల 21 నుంచి 24వ తేదీలలో చెన్నైలోని అమీట్ యూనివర్శిటీలో జరుగు సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్శిటీ కబడ్డీ (మహిళా)టోర్నమెంట్ కాకతీయ యూనివర్శిటీ జట్టును ఎంపిక చేసినట్లు వీరిలో ఎం.ఉమా, ఎల్.ప్రసన్నకుమారి (విశ్వవిద్యాలయ వ్యాయామ కళాశాల), కె.భవాని,ఎం.స్వప్న, కె.అఖిల, జె.అశ్విని(టీటీడబ్ల్యు ఆర్‌డీసీ-ఖమ్మం), ఎస్.పూజిత, ఎం.కుసుమ, ఎం.కృష్ణవేణి(టీటీడబ్ల్యు ఆర్‌డీసీ-కొత్తగూడెం), ఎం.అన్విత, డి.శిరీష(కాకతీయ గవర్నమెంట్ కాలేజీ, హన్మకొండ), కె.శిరీష(వాగ్దేవి వ్యాయామ కళాశాల,బొల్లికుంట), వీరికి ఎల్‌బీ కాలేజీ వ్యాయామ సంచాలకులు బి.ప్రభాకర్ కోచ్‌గా బొల్లికుంట వాగ్దేవి కాలేజీ వ్యాయామ సంచాలకులు డాక్టర్ కె.సునీల్‌రెడ్డి మేనేజర్‌గా వ్యవహరిస్తారని విశ్వవిద్యాలయ క్రీడా కార్యదర్శిని డాక్టర్ టి.సవితా జ్యోత్స్న ఒక ప్రకటనలో తెలిపారు. వైస్‌ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు క్రీడాకారులను అభినందించారు.

## నిర్లక్ష్యం వహిస్తున్న ఈవోపై చర్యలు తీసుకోవాలి

*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు19 ప్రభాతవార్త :*

డివిజన్‌కేంద్రంలోని శ్రీతిరుమల నాదస్వామి దేవాలయ భూమి ఆక్రమించిన వారిపై పలుమార్లు ఎండోమెంట్ డీసీకి లిఖితపూర్వకంగా విశ్వహిందూపరిషత్ తరుపున ఫిర్యాదు చేయడంతో స్పందించిన డీసీ ఎండోమెంట్ ఈవో వంశీని ఆదేశించడం జరిగింది. కానీ ఈవో వంశీ చాలాకాలంగా కాలయాపన చేస్తూ దేవాదాయ భూమిని ఆక్రమించిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. అతను లోపాయకారంగా భూ అక్రమణదారులతో చేతులుకలిపి కాలయాపన చేస్తున్నారని విశ్వహిందు పరిషత్ మండలశాఖ అధ్యక్షుడు కూరోజు సదానంద చారి సోమవారం అనుమానం వ్యక్తంచేశారు. ఇప్పటికైనా ఎండోమెంట్ డీసీ స్పందించి నిర్లక్ష్యం వహిస్తున్న ఈవో వంశీపై చర్యలు తీసుకుని భూమిని దేవాయలానికి చెందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనియెడల రానున్న రోజుల్లో హిందూసంఘాలు అన్నింటితో కలిపి పెద్దఎత్తున ఆందోళన చేపడుతామని సదానంద చారి హెచ్చరించారు.




# కార్మికులకు పెంచిన రేట్లకు వెంటనే జీవో విడుదల చేయాలి

**నర్సంపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్‌లో పని చేస్తున్న హామిలీ కార్మికులకు 11 నెలల క్రితం రేట్ల ఒప్పందం జరిగింది.జరిగిన ఒప్పందం జీవోను విడుదల చేయకుండా కాలయాపన చేస్తూ కార్మికులకు రావలసిన డబ్బులు ఇవ్వకుండా కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తా ఉన్నది.వెంగనే పెంచిన రేట్ల జీవో కాపీని విడుదల చేసి కార్మికులకు డబ్బులు చెల్లించాలని గత ఆరు రోజులుగా సివిల్ సప్లై గోదాం ముందు రిలే నిరాహార దీక్షలు ఆందోళన కార్యక్రమాలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుంది. నర్సంపేటలో సోమవారం ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆర్డీవోకి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జీవోను విడుదల చేసి కార్మికులకు డబ్బులు చెల్లించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ సివిలన సప్లెయ్ హామాలీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుంపల్లి మునిశ్వర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు ఇల్లందుల సంబయ్య, బి యాదగిరి, సివిల్ సప్లై హామాలీ కార్మికులు డి నేగేశ్వరరావు, కే




మల్లయ్య, కే నర్సింగం, టి కుమార్, జి కుమారస్వామి, ఎం రవి, ఎం మహేందర్, ఆర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీలకు 500 కోట్ల రుణాల నిధులు కేటాయించాలి

**నర్సంపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త**

మైనార్టీలకు 500 కోట్ల రుణాల నిధులు కేటాయించాలని మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ డివిజన్ అధ్యక్షులు షేక్ జావిద్ అన్నారు. ఎంపిజె నర్సంపేట తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరు సంవత్సరాల విరామం తర్వాత తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లక్ష చొప్పున 5000 మందికి బ్యాంకు సబ్సీడీ రుణాలు అందిస్తున్నట్లు ఈనెల 17వ తారీకు సర్క్యులర్ జారీ చేస్తూ ఈ నెల 19 నుంచి ఆన్లైన్ చేసుకోవాల్సిందిగా ప్రకటించడం జరిగింది. 2017 నుంచి ఇప్పటివరకు సబ్సీడీ రుణాలు ఆపి రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గ్రామానికి ఒక్కరికైనా కూడా రాని విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 5000 మందికి మాత్రమే లోన్స్ ప్రకటించడం వికారకరమని తెలంగాణ రాష్ట్రంలో 60 లక్షల వరకు మైనార్టీ వర్గాల ప్రజలు ఉన్నప్పటికీ 50 కోట్లతో ఒక్కొక్కరికీ లక్ష చొప్పున 5000 మందికి



మాత్రమే ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం ముస్లిం మైనార్టీ పట్ల సవితి తల్లి ప్రేమ చూపిస్తున్నట్లు ఉంది.మన తెలంగాణ రాష్ట్రంలో 60 లక్షల జనాభా నిష్పత్తి ప్రకారం 60 వేల మైనార్టీ వర్గా ప్రజలకు బ్యాంకు తో సంబంధం లేకుండా నేరుగా మైనార్టీ ఫైనాన్క్స కార్పొరేషన్ ద్వారా రాజకీయాలకు అతీతంగా ఒక్కొక్కరికి 5 లక్షల చొప్పున 60 వేల లబ్ధిదారులకు జీవన ఉపాధి కొరకు రుణాలు ఇచ్చి వారిని ఆదుకోవాలని మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ డివిజన్ అధ్యక్షులు షేక్ జావిద్ అన్నారు.లబ్ధిదారులకు రుణాలపై లింకప్ చేస్తే బ్యాంకు వారి సూచన మేరకు తిరిగి తిరిగి అలసి పోతారు.కావున నేరుగా సంబంధించిన కార్పొరేషన్ ద్వారా రుణాలు అందించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గల ఆరు సంవత్సరాల నుండి సంక్షేమ బడ్జెట్ కేటాయించకపోవడం విచారకరము.కావున తెలంగాణ ప్రభుత్వం ముస్లిం నిరుద్యోగ యువత పట్ల పేదల పట్ల కనుకరించి 500 కోట్లు నిధులను కేటాయించి పేద ముస్లింలను ఆదుకోవాలని అన్నారు.

# క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు

**దుగ్గొండి, డిసెంబర్ 19, ప్రభాతవార్త**

విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, ఎంపిడివో కృష్ణప్రసాద్ అన్నారు. మండలంలోని మల్లంపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు సోమవారం నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో స్టడీ ల్యాంపులను అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. విద్యార్థులు పాఠశాలకు క్రమం తప్పకుండా వస్తే ఉత్తమ ఫలితాలు ఉన్నాయ న్నారు. అనుకున్న గమ్యం నెరవేరాలంటే నిరంతరం శ్రమించాలన్నారు. విద్యుత్ సరఫరా లో అంతరం కలిగినప్పుడు స్టడీ ల్యాంపును పెట్టుకొని చదువుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మంజుల, స్థానిక సర్పంచ్ చుక్క రమేష్, మందపల్లి సర్పంచ్ మొగ్గం మహేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.కాగా మండలంలోని తిమ్మంపేట హైస్కూల్‌లో విద్యార్థులకు స్టడీ ల్యాంపులను స్థానిక సర్పంచ్ మోడెం విద్యాసాగర్ అందజే శారు.




ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అనుకున్న గమ్యం నెరవేరాలంటే నిరంతరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు స్వామి, ఉపాధ్యాయులు మొగిళి, హైమద్, ప్రకాష్, రాజు, సౌజన్య, దొనపాటి జనార్దన్‌రెడ్డి, నవీన్ విద్యార్థులు పాల్గొన్నారు.

# చీర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుస్తూల పంపిణి

**చెన్నారావుపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త**

మండల కేంద్రం చెన్నారావుపేటలో చీర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం దుస్తూల పంపిణి చేపట్టారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఫౌండేషన్ వ్యవస్థాపకులు బత్తిని అశోక్‌గౌడ్ మధురవాణిల ఆధ్వర్యంలో క్రైస్తవ కుటుంబాలకు



దుస్తుల అందించారు. అనంతరం స్థానిక చర్చిలో క్రిస్మస్ సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రెవ.సహోదర్, ఉదయ్‌కుమార్, సంస్థ కోఆర్డినేటర్లు గందం మునేష్‌గౌడ్, ఆకుల అశోక్‌గౌడ్, గందం శ్రీకాంత్‌గౌడ్, తేజస్విని, కావ్యశ్రీ, మనీష తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి పాప గుండె వైద్యానికి భరోసాగా రాణా, మిత్రబృందం



**నర్సంపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త**

నర్సంపేట వల్లభ్ నగర్ నిరుపేద కుటుంబానికి చెందిన సముద్రాల అఖిల్ సోదరి తాటికంటి రచన కూతురు మహిక సంవత్సరం వయస్సు గల ఈ పాప గుండె సంబంధిత సమస్యతో హైదరాబాద్ హాస్పిటల్ ఉంది.ఆపరేషన్‌కు 6 లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పగా వారి కుటుంబ సభ్యులు నర్సంపేట నియోజకవర్గ బీజేపీ డా గోగుల రాణా ప్రతాప్ రెడ్డినీ సంప్రదించగా వెంటనే స్పందించి వారు మరియు వారి మిత్ర బృందం ద్వారా 30,000 రూపాయలను పోగు చేసి వారి ఖర్చు నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు అందజేసారు.రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేత కుటుంబాలకు,మధ్యతరగతి కుటుంబాలకు ఆరోగ్య శ్రీ పథకం ఎక్కడ చెందుతుంది.అసలు ఆరోగ్య శ్రీ పథకం పూర్తి స్థాయిలో ఎందుకు అమలు చెయ్యలేకపోతున్నారు.ఇంత నిర్లక్ష్యంగా ప్రభుత్వం ఎందుకు వ్యవహారిస్తుంది.తక్షణమే ఆరోగ్య శ్రీ పథకాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో 3వ వార్డు నాయకులు చేపూరి నాగరాజు, కేషపాక బాబు, విద్యమారి శ్రీను, విద్యమారి రాజు, తలబోయిన భిక్షపతి, రంజిత్, రేవంత్, ఆదిల్, సతీష్, మణికంత, మరియు వల్లభ్ నగర్ యువత పాల్గొన్నారు.

## ఆర్‌పిఐలో జన్ను సాంబయ్య చేరిక

**నర్సంపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త**



రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఉమ్మడి వరంగల్ జిల్లా నర్సంపేటకు చెందిన సీనియర్ నాయకుడు బొజ్జ తారకం రాజకీయ శిశ్యులైన జన్ను సాంబయ్య సోమవారం ఆర్‌పిఐఏలో చేరడం జరిగింది.ఈ సందర్భంగా జన్ను సాంబయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆరీఫ్ హుస్సేన్ మరియు రాష్ట్ర ప్రదాన కార్యదర్శి కర్రె రవీందర్ ఆధ్వర్యంలో ఆర్‌పిఐఏలో చేరారు.ముఖ్యంగా జాతీయ స్థాయిలో అన్ని రాష్ట్రాలల్లో దీపక్ నికాల్ జీ, డా.మోహన్ లాల్ పటేల్ నాయకత్వంలో విస్తృత పరుస్తూ రాబోయే 2024 తెలంగాణ రాష్ట్రంలోనే 119 అసెంబ్లీ నియోజకవర్గలల్లో ఆర్‌పిఐఏ అభ్యర్థులను బరిలో దింపుతూ తెలంగాణలో బహుజన రా.జ్యాధికారమే అంతిమ లక్ష్యంగా పనిచేస్తున్న నాయకత్వంలో కలిసి పనిచేయాలనే లక్ష్యంతో మోహన్ పటేల్, దీపక్ నికల్ జిల్లా గార్ల నాయకత్వాన్ని బలపరుస్తూ సోమవారం హైద్రాబాద్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆర్‌పిఐఏలో నిరంతరం కొనసాగాలని జన్ను సాంబయ్యతో పాటు వరంగల్‌కు చెందిన సీనియర్ నాయకులు జన్నవరం లక్ష్మి, నలిమెల రవి, చిలుముల పుష్ప, ఎండీ సాధిక్, ఎడ్ల రవి, వి. సాంబలక్ష్మి, ఎన్‌డీ ఫర్జాన, రుద్రారపు హేమలత మరియు కొంతమంది చేరడం జరిగింది.

## గుడుంబ స్థావరాలపై పోలీసుల దాడులు

**ఖానాపురం, డిసెంబర్ 19, ప్రభాతవార్త**

గుడుంబ స్థావరాలపై పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం దాడులు నిర్వహించి బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి 16 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మండలంలోని బండమీదిమామిడి తండాకు చెందిన బానోతు మంగమ్మ గుడుంబా కాస్తుందన్న సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ తెలిపారు. ఎవరైనా గుడుంబా కాచినట్లయితే కఠిన చర్యలు తీసుకోబడుతాయని పోలీసులు తెలిపారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన గూడెంలో వెలుగులు నింపుతున్న షర్మిల టీచర్

**ఆదివాసీ విద్యార్థుల అభివృద్ధికి పాటుపడుతున్న టీచర్**

**విద్యార్తులను ఉత్తములుగా తీర్చిదిద్దుతున్న వైనం**

**రీసోర్స్ పర్సన్‌గా సుధీర్ఘ కాలంగా విధులు నిర్వహణ**

**గంపోని పల్లెను చైతన్యం పరుస్తున్న ఉపాధ్యాయురాలు**

*వెంకటాపూర్, డిసెంబర్ 19, ప్రభాతవార్త :*

ఆమె బాధ్యత గల ఒక ప్రభుత్వ ఉపాధ్యాయురాలు... పాఠాలు చెప్పడమే కాదు వారిని ప్రబుద్ధులుగా తీర్చిదు తుంది... గిరిజన గ్రామంలో విధులు నిర్వర్తించడం ఆమె అదృష్టంగా భావిస్తుంది... విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తుంది... ఓ వైపు విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పిండంతో పాటు గ్రామస్తులను చైతన్య పరుస్తున్నారు... ఎంతో నిబద్ధత కలిగిన ఆ ఉపాధ్యాయురాలు ఎవరో కాదు... వెంకటాపూర్ మండలంలోని నల్లగుంట గ్రామ పంచాయతీ పరిధిలోని గంపోనిపల్లిలో



ప్రధానోపాధ్యా యురాలిగా విధులు నిర్వహిస్తున్న చల్ల షర్మిల టీచర్ పై ప్రభాతవార్త ప్రత్యేక కథనం... వివరాలలోకి వెళితే. ములుగు మండలంలోని పాల్సాబ్ పల్లె గ్రామానికి చెందిన షర్మిల టీచర్ చిన్న నాటి నుండి ఎంతో పట్టుదలతో ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే చదువుతూ బిఎస్సీ, బీఈడి పూర్తి చేశారు. 2002 డీఎస్సీలో మెరిట్ సాధించి ఎస్జీటీగా ఉద్యోగం లో చేరి, మొదట శ్రీరాముల పల్లె ప్రైమరీ స్కూల్‌లో 9 ఏళ్లుగా పనిచేశారు. 2011 లో అక్కడి నుండి బదిలీ పై పత్తిపల్లి హైస్కూల్‌కు వెళ్ళి 4 సంవత్సరాలు గణితం, సైన్స్ బోధన చేశారు. 2015వ సంవత్సరంలో పత్తిపల్లి నుండి వెంకటాపూర్ మండలంలోని గంపోనిపల్లి ప్రాథమిక పాఠశాలకు బదిలీ పై వచ్చి విధుల్లో చేరారు. ప్రస్తుతం పాఠశాలలో గత ఏడేళ్లుగా 1 వ తరగతి నుండి 4 వ తరగతి వరకు తోటి ఉపాధ్యాయుడు తిరుపతి తో కలిసి టిఎల్‌ఎం తయారు చేసి బోధన చేస్తున్నారు.



పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు నూటికి నూరు శాతం నాయకపోడు ఆదివాసీలు కావడంతో గిరిజన విద్యార్థుల్లో వెలుగులు నింపేందుకు ఆమె చేస్తున్న కృషి పలువురికి ఆదర్శనీయమవుతుంది. గ్రామస్తులు నిరుపేద గిరిజనులు కావడం, అందరు కూలీ నాలీ చేసుకొని కుటుంబాలను పోషించుకుంటున్న క్రమంలో ఆమె వారిలో చైతన్యం నింపుతున్నారు. గ్రామంలో పలు సామాజిక కార్యక్రమాలు చేపట్టడంలో భాగంగా ప్లాస్టిక్ నివారణ, హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయించడం, దుప్పట్ల పంపిణీ చేయించడం, గ్రామంలో రోడ్డుకిరువైపుల మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కూడా కృషి చేస్తున్నారు. ఆమె చేసిన సేవలను గుర్తించిన పీఆర్టీయుటిఎస్, లయన్స్ క్లబ్ వారు ఆమెను సత్కరించారు. ప్రభుత్వం తరపున జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో 2022 సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ సన్మానం డీఈఓ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య శాలువా, మెమొంటో, పూలదండతో షర్మిల

**టీచర్‌ను సత్కరించారు.**

**డీఆర్పీ గా నిబద్ధతతో ఉపాధ్యాయులకు శిక్షణ...**

షర్మిల టీచర్ ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూనే ఇటు పాఠశాల నిర్వహణతో పాటు అటు ఉపాధ్యాయులకు వృత్యాంతర శిక్షణ ఇచ్చేందుకు ఎమ్మార్పీగా, డీఆర్పీగా సుధీర్ఘ కాలంగా పనిచేసు_ంది. ప్రస్తుతం తొలిమెట్టు ఎఫ్‌ఎల్‌ఎన్ తెలుగు ఆర్పీ, కాంప్లెక్స్ రీ సోర్స్ పర్సన్‌గా వ్యవహరించడం జరుగుతుంది. గత మూడు సంవత్సరాల నుండి 3 ఆర్స్, ఎస్ 1, ఎస్ 2 ప్రశ్నా పత్రాలను డిసీఈబిలో తయారు చేయడం జరుగుతుంది. జిల్లా స్థాయిలో విద్యాశాఖలో చేపడుతున్న వర్క్ షాపుల్లో పాల్గొని విద్యావ్యవస్తకు



## గట్టమ్మ ఆలయ అభివృద్ధి చేయాలి

**ఆదివాసి నాయకపోడు జిల్లా అధ్యక్షులు సురేందర్**

*ములుగు, డిసెంబర్ 19, ప్రభాతవార్త :*

ఆదివాసీ నాయకపోడు ములుగు జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ సమావేశం హాలులో అడిషనల్ కలెక్టర్ వై.వి గణేష్‌ను, డీఆర్వో రమాదేవిలను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు మేషినేని రాజన్న మాట్లాడుతూ గట్టమ్మ దేవాలయం పరిసర ప్రాంతాలలో సత్రాలు ఏర్పాటు చేసి గట్టమ్మ దేవత దర్శించుకునే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివాసీ నాయకపోడు గట్టమ్మ పూజారులకు కొబ్బరికాయలు, పూజా సామాగ్రి, పసుపు, కుంకుమ, ప్రసాదం వంటి షాపులు పూజారులకు టెండర్‌తో సంబంధం లేకుండా వసతి భవనాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఆదివాసీ కులస్థులు ఎవరు కూడా వేరే మతంలోకి మారవద్దని, ఎవరైనా మారినట్లయితే భారత రాజ్యాంగ ప్రకారం ఎస్టీ సర్టిఫికేట్‌లు ఇవ్వకూడదని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. అనంతరం ములుగు తహసీల్దార సత్యనారాయణ స్వామిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆదివాసీ నాయకుడు రాష్ట్ర ఉపాధ్యక్షులు గంజి రాజన్న, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ భీం రావు, మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు సతీష్, గట్టమ్మ ప్రధాన పూజారులు కొత్త సది, అరిగెల సమ్మయ్య, కొత్త రమేష్, ఆకుల రాజు, చిర్ర మహేశ్, చిర్ర మహేందర్, కొత్త సారయ్య, కొత్త రవి, ఆకుల రఘు తదితరులు పాల్గొన్నారు.



## మొక్కలను సంరక్షించినందుకు నగదు ప్రోత్సాహకం

**మొక్కలు ప్రాణకోటికి జీవనాధారం**

**ఏఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు రాజశేఖర్**

**ములుగు, డిసెంబర్ 19, ప్రభాతవార్త :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల జాకారంలో మొక్కలను సంరక్షించినందుకు ఏఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు ఎరబోయిన రాజశేఖర్ చేతుల మీదుగా రూ.2 వేలు నగదు బహుమతిని అందజేవారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు ప్రాణకోటికి జీవనాధారమని ఆయన తెలిపారు. ప్రతి ఒక ్క విద్యార్థి ఒక మొక్కను నాటి వాటిని సంరక్షించాలని, పర్యావరణ సమతుల్యతను కాపాడాలని ఆయన సూచించారు. స్వచ్ఛంద సేవా కార్యక్రమంలో భాగంగా జాకారం గురుకుల పాఠశాల విద్యార్థులకు పూలు, పండ్లును ఇచ్చే 80 పండ్ల జాతి మొక్కలు 80 కొబ్బరి మొక్కలు పాఠశాలకు వితరణ చేసి విద్యార్థులచే పాఠశాలలో నాటించారు. వారినే బాధ్యులగా చేసి మొక్కలు సంరక్షించి నందుకు గాను విద్యార్థులకు ప్రోత్సహించుటకు ఐదుగురు విద్యార్థులకు నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూలూరి యాదగిరి, వైస్ ప్రిన్సిపల్ పిచ్చి రెడ్డి, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ జె. శ్రీధర్ రావు, అధ్యాపకులు కె. సురేశ్ బాబు, వి. రవి, సత్యం, శ్రీధర్, బాలకృష్ణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త



## కళా ఉత్సవం రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

**జిల్లా విద్యాశాఖ అధికారి జి.పాణిని**

*ములుగు, డిసెంబర్ 19, ప్రభాతవార్త :*

నవంబర్ 24, 25 తేదీలలో బాల బాలికలకు నిర్వహించిన జిల్లా స్థాయి ఉత్సవం పోటీలలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులు డిసెంబర్ 6, 7 తేదీలలో సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్స్ అండ్ ట్రైనింగ్ హైదరాబాద్ లో రాష్ట్రస్థాయి లో జరిగే పోటీలకు హాజరుకవాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని తెలిపారు. జానపద సంగీతంలో బన్నీ (టిఎస్ఎంఎస్), కె. పౌర్ణమి (జడ్పీహెచ్ఎస్ నార్లాపూర్), వాయిద్య సంగీతంలో ఎం. అశోక్ (జడ్పీహెచ్ఎస్ నార్లాపూర్), శాస్త్రీయ నృత్య సంగీతంలో జి. చందు (కెజిబివి మంగపేట), జానపద నృత్య పోటీలకు బి. నందిరాం (జడ్పీహెచ్ఎస్ తిమ్మంపేట), ఎస్. కీర్తన (జడ్పీహెచ్ఎస్ (జడ్పీహెచ్ఎస్ మల్లంపల్లి), విజు వల్ ఆర్ట్ 2 డి విభాగంలో జి. వెంకట మనోహర్, ఎం. మన్విత (జడ్పీహెచ్ఎస్ పస్రా), ఇండిజెనియస్ టాయ్స్ అండ్ గేమ్స్ విభాగంలో ఎం. రాజేశ్, ఎస్. సమీర (జడ్పీహెచ్ఎస్ మంగపేట), ఏకపాత్ర అభినయంలో పి. విజయ్ (జడ్పీహెచ్ఎస్ చల్వాయి), కె. ఋషిక (జడ్పీహెచ్ఎస్ తిమ్మంపేట) విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. అదనపు సమాచారం కోసం కళా ఉత్సవం నిర్వాహకులు క్వాలిటీ కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి 9603672289 ఫోన్‌లో సంప్రదించాలని ఆయన సూచించారు.

## గ్రీవెన్స్ దరఖాస్తులను వెంటనే పరిశీలించాలి

**అడిషనల్ కలెక్టర్ వై.వి గణేష్**

*ములుగు, డిసెంబర్ 19, ప్రభాతవార్త :*

ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను అధిక ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కారం చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ వై.వి గణేష్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో 24 దరఖాస్తులు రాగా వాటిలో 10 ధరణి భూ



సమస్యలు, వృద్ధాప్య పింఛన్లు, స్వయం ఉపాధి వంటి సమస్యలకు సంబంధించి 14 దరఖాస్తులను అడిషనల్ కలెక్టర్ డీఆర్ఓ రమాదేవితో కలిసి స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని వచ్చిన దరఖాస్తులను ఆయన ఎండార్స్ చేసి ఆయ శాఖల అధికారులకు పంపించారు. ఈ గ్రీవెన్స్‌లో జడ్పీ సీఈఓ ప్రసూన రాణి, సిపిఓ ప్రకాశ్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. అల్లెం అప్పయ్య, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ తుల రవి, డీపిఓ గౌస్ హైదర్, డిఎస్ఓ అరవింద్ కుమార్ రెడ్డి, జిల్లా మేనేజర్ శ్రీ రాములు, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, ఎస్సీ వెల్ఫేర్ అధికారి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక తరగతులు పకడ్బందీగా నిర్వహించాలి

**ఎంఈఓ సామల శ్రీనివాస్**

**వెంకటాపూర్, డిసెంబర్ 19, ప్రభాతవార్త :** పదవ తరగతి ప్రత్యేక తరగతులను పకడ్బందీగా నిర్వహించాలని ఎంఈఓ శ్రీనివాస్ అన్నారు. వెంకటాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల స్పెషల్ క్లాసులను ఆయన సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీసీఈబి షెడ్యూల్ ప్రకారం ప్రతిరోజు ఉదయం సాయంత్రం తరగతులను పక్కాగా నిర్వహించి, రివ్యూ చేయాలని తెలిపారు. తెలుగులో అక్షర దోషాలు లేకుండా జాగ్రత్త పడాలని, మాతృభాష పై పట్టు సాధించాలని, నోటు పుస్తకాలు ఏరోజు కారోజు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సుందరంగా మారనున్న నర్సంపేట ముఖచిత్రం

- పెద్దనగరాలకు పోటీనా నర్సంపేట అభివృద్ధి
- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త
ముఖ్యమంత్రి కేసిఆర్, మంత్రి కేటిఆర్‌ల సహకారంతో నర్సంపేట పట్టణాన్ని సుందరమైన నగరంగా తీర్చిదిద్దే క్రమంలో పట్టణాభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరి అయినట్లు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తెలిపారు. మొదటి దఫా నిధుల విడుతలో భాగంగా రూపాయలు 15 కోట్లు విడుదల కాగా కమ్యూనిటీ భవనాలు, అంతర్గత రోడ్ల నిర్మాణం పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. అదేవిధంగా మాదన్నపేట నుంచి రెడ్డి ఫంక్షన్‌హాల్ వరకు పల్లె పల్లేజ్ డ్రైనేజి నిర్మాణం కొరకు రూపాయలు 4.00 కోట్లు, ఆర్అండ్‌బి అతిథి గృహం నుంచి ఎంఎఆర్ ఫంక్షన్‌హాల్ వరకు ఇరువైపుల డ్రైనేజి నిర్మాణం కొరకు రూపాయలు 2.00 కోట్లు, నర్సంపేట గ్రేన్ మార్కెట్ నుంచి ఎంఎఆర్ ఫంక్షన్‌హాల్ వరకు డ్రైనేజి నిర్మాణం కొరకు రూపాయలు 1.80 కోట్లు అదేవిధంగా ఆడిటోరియం బ్యాలెన్స్ పనుల నిర్మాణం కొరకు రూపాయలు రూపాయలు 1.50 కోట్లు, కుమ్మరికుంట పార్కు అభివృద్ధి పనుల కోసం 1.50 కోట్లు వరంగల్ రోడ్డు జంక్షన్ నుంచి అంబేద్కర్ జంక్షన్ రోడ్డు వరకు ఇరు వైపుల డ్రైనేజి నిర్మాణం కొరకు రూపాయలు 1.30 కోట్లు జయలక్ష్మి సెంటర్ నుంచి పాఖాల రోడ్డు వరకు ఇరువైపుల డ్రైనేజి నిర్మాణం కొరకు రూపాయలు 90లక్షలు, ఆర్అండ్‌బి గెస్ట్‌హౌజ్ నుంచి నెక్కొండ రోడ్డు కెనాల్ వరకు ఇరువైపుల డ్రైనేజి నిర్మాణం కొరకు రూపాయలు 70లక్షలు, పాఖాల రోడ్డు నుంచి మహబూబాబాద్ బైపాస్ రోడ్డు వరకు బీటీ నిర్మాణం కోసం రూపాయలు 60లక్షలు, మున్సిపాలిటికి కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్ నిర్మాణం కొరకు రూ.70లక్షలు



కేటాయించినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో ఇంకా పట్టణాభివృద్ధితో పాటు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం కోసం కృషి చేస్తామని తెలిపారు.

# పోచమ్మ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



నర్సంపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త
మహబూబ్ పల్లి గ్రామంలో సోమ వారం పోచమ్మ ఆలయానికి మరియు బొడ్రాయి కొరకు స్థలం సేకరించి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలందరూ మరియు గ్రామ ప్రజల అందరి సమక్షంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సంపేట 10 వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్ జనరల్ మెనేజర్ గుల్లపెల్లి ఉమాభిక్ష పతి సర్పంచ్ గడ్డం సుజాత రాజు, ఎంపిటిసి బండారు శ్రీలత రమేష్, నాగిశెట్టి కొమురయ్య, ప్రవీణ్, శ్రీను, రాజ్ కుమార్, రమేష్, రాములు, శ్రీను, భిక్షపతి, భీమయ్య, శంకరయ్య, కుమార స్వామి, బాబురావు, నగేందర్, రాజుల చిన్న కుమార్, మల్లయ్య, తదితర గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# క్షేత్రస్థాయి నుండి పార్టీ బలోపేతం లక్ష్యంగా జిల్లా ప్లీనరీ సమావేశాలు

నర్సంపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త
క్షేత్రస్థాయిలో నిర్మాణాత్మకంగా పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ నెల 20 21 తేదీలలో ఎంసిపిఐ (యు) వరంగల్ జిల్లా ప్లీనరీ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కుమారస్వామి వెల్లడించారు. సోమవారం ఎంసిపిఐ(యు) నర్సంపేట డివిజన్ కమిటీ సమావేశం ఖానాపురం మండల కార్యదర్శి కలకోట్ల యాదగిరి అధ్యక్షతన నర్సంపేట పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు, వరంగల్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కుమారస్వామి మాట్లాడుతూ దేశంలో ఐక్యత తక్షణ అవసరంగా ఏర్పడిందని బిజెపి నియంతృత్వ విధానాలకు వ్యతిరేకంగా వామపక్ష శ్రేణులకు ఐక్యం చేయడమే లక్ష్యంగా ఎంసిపిఐయు పార్టీని క్షేత్రస్థాయిలో నిర్మాణాత్మకంగా బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ నెల 20,21 తేదీలలో వరంగల్ పార్టీ కార్యాలయంలో వరంగల్ జిల్లా ప్లీనరీ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోపార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు




నాగెల్లి కొమురయ్య, వంగాల రాగ సుధా, డివిజన్ కార్యదర్శి ఎండి రాజా సాహెబ్, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, సింగతి మల్లికార్జున్, దామ సాంబయ్య, మొద్దు సదానందం, ఎడ్ల ప్రకాష్, బోల సుదర్శన్, మార్త నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై తాత్కాలిక మరమ్మత్తు పనులు



చెన్నారావుపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త
మండలంలోని అమీనాబాద్ గ్రామ సర్పంచ్ సిద్దెన రమేష్ ప్రధాన రహదారిపై సోమవారం తాత్కాలిక మరమ్మత్తు పనులు చేపట్టారు. నర్సంపేట నెక్కొండ ప్రధాన రహదారి అమనాబాద్ గ్రామ సమీపంలో పలు చోట్ల పాడైపోయింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం కానీ ఆర్అండ్‌బి అధికారులు కానీ పట్టించుకోక పోవడంతో గ్రామ సర్పంచ్ ప్రయాణికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని మొరం పోసి గుంతను పూడ్చివేశారు. ప్రధాన రహదారి అధ్వాన్నంగా మారిన ప్రభుత్వం పట్టించుకోక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరి చేసి రోడ్డును అభివృద్ధి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాక య్యగడ్, మాజీ సర్పంచ్ బండి బాలరాజు, కిసాన్‌సెల్ అధ్యక్షులు సంపత్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, మేడి సుధాకర్, బుర్రి మోహన్, ఇస్లావత్ రామ్‌ధన్, హిమామ్ పాల్గొన్నారు.

## కళ్యాణ మండపాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర



రేగొండ, డిసెంబర్ 19, ప్రభాతవార్త
మండలంలోని రూపురెడ్డిపల్లి గ్రామంలో సీతారామాంజనేయ స్వామి దేవస్థానం ఆవరణలో ఫంక్షన్ హాల్‌ను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ప్రారంభిం చారు. అనంతరం మాట్లాడుతూ..నూతన కళ్యాణ మండపంలో ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణంలో పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించుకున్నారు. రూపురెడ్డిపల్లి గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులు దాతల నిధుల సమకూర్చిన సందర్భంగా వారిని ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో సైడ్ కాలువకు నిధులు కోరగా తక్షణమే 10లక్షల నిధులు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మమత-శ్రీనివాస్, బండారి కవిత-దేవేందర్, ఆలయ అభివృద్ధి ప్రదాత చాద మల్లారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, జిల్లా నాయకులు మోడెం ఉమేష్ గౌడ్, బండారి రవి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థిక పరిపుష్టిని సాధించాలి

-డిఆర్‌డిఓ పురుషోత్తం



చిట్యాల, డిసెంబర్ 19, ప్రభాతవార్త
గ్రామైక్య సంఘాల ద్వారా అందించే రుణాలతో మహిళలు ఆర్థిక పరిపుష్టిని సాధించాలని డిఆర్‌డిఓ పురుషోత్తం, అడిషనల్ డిఆర్‌డిఓ సురేష్‌లు అన్నారు. మండలంలోని జూకల్ గ్రామంలో పావని-2 గ్రామైక్య సంఘంలోని జై శ్రీ కృష్ణ ఎంపీఎస్ సభ్యురాలు కోరికొప్పుల కావ్య రూ.4లక్షల రుణంలో ఏర్పాటు చేసిన శ్రీ వర్ధన్ టెంట్ హౌజ్, డిజే, డెకరేషన్‌లను సోమవారం సాయంత్రం డిఆర్‌డిఓ పురుషోత్తం ప్రారంభించారు. సంఘాల ద్వారా లభించే రుణంతో మహిళలు ఆర్థికంగా ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో ఆర్ఎం రామనారాయణ, ఎస్ఎన్ రాజేష్, ఏపిఎం మంజుల, సీసీ రమాదేవి, సర్పంచ్ పుట్టపాక మహేందర్, ఎంపిటీసీ తిరుపతి, వివోఏలు కోమల, నలిని, సంధ్యారాణి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేయుసి పోలీస్ స్టేషన్ నుండి పరారైన దొంగ

వరంగల్ క్రైమ్ ప్రభాతవార్త డిసెంబర్ 19:
కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ నుండి ద్విచక్ర వాహన దొంగతనం కేసులో పోలీసులు అరెస్టు చేసిన దొంగ పారిపోయినట్లుగా సమాచారం. నిందితుడు పలు దొంగతనాల్లో గతంలో కేసులు ఉన్నట్లుగా ఈ మధ్యకాలంలో ద్విచక్ర వాహనం కేసులో అరెస్టు చేయగా కానిస్టేబుల్ అజాగ్రత్త కారణంగా సోమవారం పోలీసుల కళ్ళుగప్పి పారిపోయాడు. పారిపోయిన దొంగను పోలీసులు వెతుకుతున్నట్లుగా కే.యూ.సి పోలీసుల నిర్లక్ష్యం పై నగర ప్రజల్లో చర్చనీయాంశం అయ్యింది.

# వరంగల్ వార్త

# జర్నలిస్టు వివాహనికి బిఆర్ఎస్ నాయకులు

### రాష్ట్ర ప్రణాళిక సంఘం అధ్యక్షులు ఎమ్మెల్యే సతీష్ బాబు



**ఎల్కతుర్తి ప్రభాతవార్త డిసెంబర్ 19:** మండలంలోని పెంచలపల్లి గ్రామానికి చెందిన నమస్తే తెలంగాణ రిపోర్టర్ బాణాల ధనరెడ్డి వివాహనికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ ఎంఎల్ఏ సతీష్ కుమార్ జెడ్పి చైర్మన్ మారేపల్లి సుదీర్ కుమార్ హజారై నూతన వదువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల స్వప్న, వైస్ ఎంపీపీ తంగేడ నగేష్, సింగిల్ విండో చెర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, మార్కెట్ కమిటి డైరెక్టర్ తంగెడ మహేందర్, రైల్వే బోర్డు సభ్యులు ఎల్తూరి స్వామి, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ శేషు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోల్లే మహేందర్, సోషల్ మీడియా మండలం అధ్యక్షులు గుండేటి సతీష్, సీనియర్ నాయకులు పిట్టల మహేందర్, బోయినపల్లి దేవేందర్రావు, చదిరం నాగేశ్వర్ సురేష్ రెడ్డి, చెవుల కొమురయ్య, వేముల శ్రీనివాస్, అధ్యక్షులు సమ్మయ్య, శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ అంతరాయం కలగకుండా వ్యాపారం చేసుకోవాలి

### హన్మకొండ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ టి.విజయ్ కుమార్



**వరంగల్ క్రైమ్ ప్రభాతవార్త డిసెంబర్ 19:** వీధి వ్యాపారాలు నిర్వహించుకునే వారు ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా వ్యాపారం చేసుకోవాలని హన్మకొండ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ టి.విజయ్ కుమార్ అన్నారు. సోమవారం సిటీ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల చైరస్తా లో ఉన్న వెజిటేబుల్, ఫ్రూట్స్ వెండర్స్ తో ట్రాఫిక్ నియమాలపై అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేరిద్ మాట్లాడుతూ బండ్లు షాపులు రోడ్లుపైనే కాకుండా లోపలికి ఉండేలా చూసుకోవాలని, రోడ్డుపై కూరగాయలు, పండ్లు రోడ్డును పైపెట్టి రోడ్డు అక్రమించి అమ్మ కూడదనూ సూచించారు. ఫ్రూట్స్, వేజిటేబుల్ కొనటానికి వచ్చేవారు తమ వాహనాలు రోడ్డు పై పార్కింగ్ చేయడం వలన ట్రాఫిక్ జామ్ అవుతుందన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాలించాలని తెలిపారు.

# బీఆర్ ఎస్ పార్టీలో చేరిన బీజెపి నాయకులు



**హసన్పర్తి ప్రభాతవార్త డిసెంబర్ 19:** గ్రేటర్ వరంగల్ 66వ డివిజన్ హసన్పర్తి కి చెందిన బిజెపి నేతలు హన్మకొండ ప్రశాంత్ నగర్ లోని ఎమ్మెల్యే నివాసం వద్ద బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కడువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. పార్టీలో చేరిన వారు బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్ళ సంపత్, యువ మోర్చ 66వ డివిజన్ ఉపాధ్యక్షుడు మేకల మధు, ఆటో యూనియన్ అధ్యక్షులు ఆరెపల్లి స్వామి, యూత్ నాయకులు మేకల సందీప్, ఆరెపల్లి రంజిత్, వడ్డెపల్లి అఖిల్, మేకల పున్నాంచందర్, జన్ను విద్యా సాగర్, జన్ను వీనయ్, జన్ను అరవింద్, వడ్డెపల్లి నిఖిల్ గొర్రె ప్రణయ్, మేకల రమేష్, జన్ను సందీప్, మేకల పవన్, ఐలకొమురయ్య, మేకల యూకుబ్, తాళ్ళ తిరుపతి యూత్ నాయకులతో పాటు సుమారు100 మంది బీజెపి కార్యక్రర్తలు 66వ డివిజన్ అధ్యక్షులు పావుశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో చేరారు. ఈ కార్యక్రమంలో స్ధానిక డివిజన్ నాయకులు కార్యకర్తలు యువకులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# పండ్ల వ్యాపారి పై దాడిలో కేసు నమోదు

### మిల్స్కాలనీ ఇన్స్పెక్టర్ ముస్క బాస్



**వరంగల్ క్రైమ్ ప్రభాతవార్త డిసెంబర్ 19:** నగరంలోని బూడిద గడ్డ వద్ద వాల్ మార్ట్ సమీపంలో పండ్ల బండి పై వ్యాపారం చేసుకునే వ్యక్తి పై ధాడికి దిగిన ఘటనలో పలువురుపై కేసులు నమోద్ చేసినట్టు వరంగల్ మిల్స్ కాలనీ ఇన్స్ పెక్టర్ ముస్క శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్బంగా సిఐ మాట్లాడుతూ శివనగర్ ప్రాంతానికి చెందిన వెల్ది రాజేష్ వాల్ మార్ట్ సమీపంలో రోజువారిగా పండ్ల బండి వ్యాపారం చేసుకునేవాడు. అది వారం సాయం కాలం అజితన గున్షత్ అనే ఇద్దరు వ్యక్తులు పండ్లు కొనుటకు వచ్చి దుర్భాషలాడి మరో కొందరు వ్యక్తులను పిలిచి దాడికి దిగగా బాధాతుని ఆపడానికి వచ్చిన మరో వ్యక్తికి తలకు గాయాలు అయ్యాయి. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం నిందితులు బూడిద గడ్డ వద్ద గల షాపులో పనిచేసే వారుగా గుర్తించామని వారి పై కేసులు నమోద్ చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా సందర్బంగా సిఐ తెలిపాడు.

# ప్లీనరి సమావేశాలను విజయవంతం చేయాలి



**చెన్నారావుపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త** ఎంసిపిఐ(యు) వరంగల్ జిల్లా ప్లీనరి సమావేశా లను జయప్రదం చేయాలని ఎంసిపిఐయు చెన్నా రావపేట మండల నాయకులు జన్ను రమేష్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో రమేష్ మాట్లాడుతూ దేశంలో ఐక్యత తక్షణ అవసరంగా ఏర్పడిందని బిజెపి నియంతృత విధానాలకు వ్యతిరేకంగా వామపక్ష శ్రేణులను ఐక్యం చేయడం లక్ష్యంగా ఎంసిపిఐయు పార్టీని క్షేత్రస్థాయిలో నిర్మాణాత్మకంగా బలోపేతం చేయ డం లక్ష్యంగా ఈ నెల 20, 21, 2021 తేఇలలో వరంగల్ పార్టీ కార్యాలయంలో వరంగల్ జిల్లా ప్లీనరీ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా సంఘాలను జిల్లాల్లో భలోపేతం చేయడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేయడం లక్ష్యంగా ప్రజా ఉద్యమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం కోసం కార్యకర్తలు కృషి చేయాలన్నారు.

# భాదిత కుటుంబానికి నాగుర్ల పరామర్శ



**నడికూడ,ప్రభాతవార్త:** నడికూడ మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన తాళ్ళ సదర ్శన్ కుటుంబాన్ని రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకన్న పరామర్శించారు.సుదర్శన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఎల్లపుడు తన సహాయసహకారాలు ఉంటాయని కుటుంబ సభ్యులకు ఆర్ధిక సాయం అందించారు.వీరితో పాటు పరామర్శించిన వారిలో తెలంగాణ బీసి సంఘం రాష్ట్ర అద్యక్షుడు వరికెల కిషన్ రావు,నాగుర్ల యువసేనా నాయకుడు లోకటి నగేష్,శ్రీను,వార్డు సభ్యుడు తాళ్ళ రవి,ముదిరాజ్ సంఘం చైర్మన్ శ్యామ్రాజు మరియు సంఘం డైరెక్టర్లు సభ్యులు ఉన్నారు.

# ౯౮వ వార్షికోత్సవ మహాసభలను విజయవంతం చేయండి

### మండల కార్యదర్శి ఉట్కూరు రాములు



**ఎల్కతుర్తి ప్రభాతవార్త డిసెంబర్ 19:** సీపీఐ 98వ వార్షికోత్సవ మహాసభలను విజయవంతం చేయాలని ఎల్కతుర్తి మండల కార్యదర్శి ఉట్కూరు రాములు పిలుపునిచ్చారు. సోమవారం మండల క్రేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 28న నిర్వహివచే 98వ సీపీఐ వార్షికోత్సవాలను విజయ వంతం చేయడానికి ప్రజలు, కార్యకర్తలు పాల్గొనాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత 10ఏండ్ల న్దుఇ పేదలకు గుంట భూమి పంచలేదని మూడెకరాల భూమి డబుల్ బెడ్ రూమ్ లాంటి సనక్షేమ పథకాలు నిర్లక్ష్యం చేశారని అన్నారు. ఉద్యోగాలు లేక నిరుద్యోగులు వేలల్లో ఉన్నప్పటికి నిరుద్యోగ భృతి అని చెప్పిన ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు ఎలాంటి రుణాలు ఇవ్వలేదని దళిత బంధు రైత్తు బంధు పేర్లుతో దగా మోసం చేస్తూ అణగారిన వర్గాలకు చేసింది ఏమి లేదని వందల ఎకరాల భూస్వామి కాతల్లో లక్షలు జమ చేస్తున్నారని బిఆర్ఎస్ జెండాలు పట్టుకునే వారికే ఇస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కర్రే లక్ష్మణ్, నిర్మల, మనోహర్, జ్యోతి, విజయ్, శ్రీనివాస్, తండ ముండయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సోలార్ ల్యాంపులు పంపిణి

**నెక్కొండ, డిసెంబర్ 19, ప్రభాతవార్త** మండలంలోని యూపిఎస్ పనికర పాఠశాలలోని ఆరు, ఏడు తరగతులలో విద్యనభ్యాసిస్తున్న విద్యార్థులకు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్రెడ్డి సహకారంతో సోలార్ ల్యాంపులను ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, గ్రామ పెద్ద పింగిలి మోహన్రెడ్డి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్రెడ్డి సహకారంతో సోలార్ ల్యాంప్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పాటశాల ఉపాధ్యాయులు సామల, శ్రీనివాస్, పి.శ్రీధర్, కే.వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జనగామ వార్త

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**రఘునాథపల్లి, డిసెంబరు19 ప్రభాతవార్త :**

సీఎం కేసీఆర్, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి దయాకర్‌రావు, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య చిత్రపటాలకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సోమవారం క్షీరాభిషేకం చేశారు. మండలకేంద్రంలోని బీఆర్ఎస్



పార్టీ కార్యాలయంలో మండలపార్టీ అధ్యక్షుడు వారాల రమేష్‌యాదవ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పోకల శివకుమార్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన 12గ్రామ పంచాయతీలతోపాటు శిథిలావస్థకు చేరుకున్న మరోరెండు గ్రామపంచాయతీల భవనాల నిర్మాణంకోసం కృషిచేసిన మంత్రి దయాకర్‌రావు, ఎమ్మెల్యే రాజయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ నామాల బుచ్చయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు బొల్లపల్లి మంజుల, శివరాత్రి కొమురయ్య, బక్క యాదగిరి, బానోతు వెంకట్‌నాయక్, పారునంది కుమార్, మండల ప్రధాన కార్యదర్శి ముసిపట్ల విజయ్, దొనికెల రమాదేవి, బిర్రు మధు, దుబ్బాక నాగేష్, శివరాత్రి రాజు, శాగ సురేష్, తాళ్లపల్లి ఎల్లయ్య పాల్గొన్నారు.

## క్రైస్తవులకు దుస్తులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**రఘునాథపల్లి, డిసెంబరు19 ప్రభాతవార్త :**

మండలంలోని శ్రీమన్నారాయణపురం గ్రామంలో గ్లోరియస్ గాస్టియల్ మనిస్ట్రీస్ సొసైటీ నిర్వాహకులు దైవజనులు తుడి నతానియేలు ఆధ్వర్యంలో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా సోమవారం స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రతిసంవత్సరం సీఎం కేసీఆర్



బీఆర్ఎస్ ప్రభుత్వం తరుపున నిరుపేద క్రైస్తవులకు ఇచ్చే బట్టల గిఫ్ట్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటినుంచి సీఎం కేసీఆర్ అన్నిమతాల వారిని గౌరవించి బతుకమ్మ, రంజాన్, క్రిస్మస్ పండుగలకు ప్రజలు సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో నూతన దుస్తులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈసందర్భంగా క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, క్రైస్తవ మతపెద్దలు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటోను ఢీకొన్న కారు.. ఒకరు మృతి.. ఐదుగురికి గాయాలు

**లింగాలఘణపురం, డిసెంబరు19 ప్రభాతవార్త :**

లింగాలఘణపురం మండలం నెల్లుట్ల బ్రిడ్జివద్ద సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డుప్రమాదంలో ఆటోను కారుఢీకొనడంతో ఒకరు మృతిచెందారు. రఘునాథపల్లి మండలం మల్లంపల్లి గ్రామానికిచెందిన ఆరుగురు వ్యక్తులు పటేల్‌గూడెంలో గుడిసెలు వేసుకుని రాత్రి కావడంతో ఇంటికి తిరిగి వెళ్లుతుండగా సోమవారం సాయంత్రం వీరి ఆటోను ఇన్నోవా కారు వేగంగా ఢీకొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న మల్లంపల్లి గ్రామానికిచెందిన తాళ్లపల్లి ఎల్లయ్య అక్కడికక్కడే మృతిచెందగా మరో ఐదుగురికి తీవ్రగాయాలు అయ్యాయి. వీరిని చికిత్సనిమిత్తం జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించారు. కాగా, ఇద్దరిని చికిత్సనిమిత్తం ఎంజీఎంకు తరలించగా మరో ముగ్గురికి స్వల్పగాయాలతో చికిత్స పొందుతున్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### -జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని శాఖలవారీగా నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి ప్రజావాణి నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించి వివరాలు నమోదుచేసి నివేదిక సమర్పించాలని సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రజావాణి దరఖాస్తులను నిర్లక్ష్యం చేయవద్దని అనాననరు. కోర్టుపరిధిలోఉంటే వారికి తగిన సూచనలు ఇవ్వాలన్నారు. ఈ శుక్రవారం లోగా పెండింగ్ దరకాస్తులను పూర్తిచేయాలని అన్నారు. సోమవారం నాడు జరిగిన ప్రజావాణిలో 41దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులతో వారి పరిధిలో పెండింగ్‌లో ఉన్న సమస్యల గురించి ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజావాణిలో ప్రజల సౌకర్యార్థం అధికారులు సమయానికి రావాల్సిందిగా వారికి అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారులు మధుమోహన్, కృష్ణవేణి, డీఆర్‌డీఓ జి.రాంరెడ్డి, జిల్లాలోని అన్ని శాఖల అధికారులు కలెక్టరేట్ పరిపాలన అధికారి మన్సూర్ పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధికి కృషిచేస్తున్న సీఎం కేసీఆర్

**స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు19 ప్రభాతవార్త :**

పంచాయతీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు గాను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ఆదేశానుసారం డివిజన్‌కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల గణేష్ అధ్యక్షతన సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా సురేష్‌కుమార్, గణేష్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికిసీఎం కేసీఆర్ నియోజకవర్గంలోని 39నూతన జీపీల భవన నిర్మాణాలకు ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ నుంచి రూ.7.80కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే రాజయ్య ప్రపోజల్ చేసినందుకు గాను ఒక్కొక్క జీపీకి రూ.20లక్షల అంచనా వ్యయంతో మొదటి విడత నూతన జీపీ భవనాలు మంజూరయ్యాయని, అందులో భాగంగా మండలంలోని జిట్టెగూడెం, నమిలిగొండ, చంద్రుతండా, రంగరాయగూడెం, అక్కపల్లిగూడెం గ్రామపంచాయతీలకు నూతన భవన నిర్మాణాలకు మంజూరు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో నమిలిగొండ గ్రామసర్పంచ్ డ్యాగల ఉప్పలస్వామి, శివునిపల్లి ఎంపీటీసీ గుర్రం రాజు, నెలమంచ శైలజ అజయ్‌రెడ్డి, మీదికొండ గ్రామ మాజీ సర్పంచ్ నాగరబోయిన శ్రీరాములు, నమిలిగొండ గ్రామశాఖ అధ్యక్షులు కోల హరికృష్ణ, మండల నాయకులు తోటసత్యం, మోటప్రభాకర్, జింక భిక్షపతి, గట్టు రమేష్, గాదెరాజు పాల్గొన్నారు.



## పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీవర్గీకరణ బిల్లు ఆమోదించాలి

**స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు19 ప్రభాతవార్త :**

అధికారంలోకి రాగానే వందరోజుల్లో మాదిగల న్యాయమైన డిమాండ్లను ఎస్సీ వర్గీకరణ చేసి చట్టబద్ధత కల్పిస్తామని బీజేపీ ప్రభుత్వం మాయమాటలు చెప్పి ఎనిమిది సంవత్సరాలు గడిచినా పట్టించుకోవడం లేదని మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీవర్గీకరణ బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ చాడ ఏలియా ఆధ్వర్యంలో స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట సోమవారం మహాదీక్ష చేపట్టారు. ఈ దీక్షకు కాంగ్రెస్‌నాయకులు బాణాల రమేష్, మారపాక ఏలియా, బేడబుడగ జంగం రాష్ట్ర అధ్యక్షులు సిరిగిరి వెంకటేశం సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో మాదిగ నియోజకవర్గ కో ఇన్‌చార్జి మంద శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గాదె రాములు, మండల ఉపాధ్యక్షులు గుర్రం అశోక్, జిల్లా నాయకులు నలిమెల నాగరాజు, వీహెచ్‌పీఎస్ జిల్లా నాయకులు ఈగ పారిజాతం, బాస్కుల ఉప్పలయ్య, కొత్తకొండ సూర్య, కలకోల రాజశేఖర్, సింగపురం ఎల్లస్వామి, పాల్గొన్నారు.



## బీఆర్ఎస్‌పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ పోకల శివకుమార్‌కు ఘనసన్మానం

**రఘునాథపల్లి, డిసెంబరు19 ప్రభాతవార్త :**

రఘునాథపల్లి సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు పోకల శివకుమార్ నియోజకవర్గ బీఆర్ఎస్ కోఆర్డినేటర్‌గా ఎన్నికైన సందర్భంగా సోమవారం మండలకేంద్రంలోని బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు వారాల రమేష్ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా పోకల శివకుమార్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి పార్టీలో చేస్తున్న సేవలను గుర్తించి పార్టీనియోజకవర్గ కోఆర్డినేటర్‌గా నియమించిన ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తూ రాబోయే ఎన్నికల్లో మరోసారి ఎమ్మెల్యే రాజయ్య గెలుపుకోసం కార్యకర్తలు, నాయకులు సైనికులుగా పనిచేసి రాజయ్య గెలుపుకోసం పాటుపడాలని అన్నారు. అదేవిధంగా కోఆర్డినేటర్ నామాల బుచ్చయ్యను ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో సర్పంచ్‌లు బొల్లపల్లి మంజుల, బక్క యాదగిరి, గుడి రామిరెడ్డి, శివరాత్రి కొమురయ్య, వెంకట్‌నాయక్, పార్నందు కుమార్, మండల ప్రధాన కార్యదర్శి ముసిపట్ల విజయ్, రమాదేవి, మధు, పరుశరాములు, నాగేష్, శివరాత్రి రాజు, అశోక్, ఎల్లయ్య పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీపీ, జడ్పీటీసీ

**జఫర్‌గడ్, డిసెంబరు19 ప్రభాతవార్త :**

మండలంలోని తమ్మడపల్లి గ్రామానికిచెందిన రడపాక ఎల్లయ్య అనారోగ్యంతో మృతిచెందడంతో ఎంపీపీ రడపాక సుదర్శన్, జడ్పీటీసీ ఇల్లందుల బేబి శ్రీనివాస్ ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు ఎంపీపీ రడపాక సుదర్శన్ రూ.2వేలు ఆర్థికసాయం అందించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ తమ్మడపల్లి ఐ గ్రామ విద్యాకమిటీ చైర్మన్ రడపాక రవి, మాజీ గ్రామశాఖ అధ్యక్షులు కనకయ్య, తిమ్మంపేట వార్డుసభ్యులు జోగు స్వామి, ఇల్లందుల విజయ్, యూత్ అధ్యక్షులు రడపాక సునీల్, ముఖ్యనాయకులు, గ్రామస్థులు పార్టీశ్రేణులు పాల్గొన్నారు.




# కొనుగోలు కేంద్రాల్లో దోపిడిని అరికట్టాలి

**-5గంటల పాటు నిర్విరామంగా కొనసాగిన రైతుల ధర్నా**

**-రైతులకు మద్ధతుగా ఎంపిపి చింతలపల్లి మల్హర్ రావు**

**-సివిల్ సప్లై అధికారుల హామీతో సద్దుమణగిన ధర్నా**

*మల్హర్‌రావు, డిసెంబర్ 19, ప్రభాతవార్త*



మండలంలోని పిఏసిఎస్, డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి కోతలు లేకుండా ధాన్యం సేకరించాలని సోమవారం ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు ఆధ్వర్యంలో తాడిచర్ల ప్రధాన రహదారిపై ఐదు గంటల పాటు రైతులు ఎంపిడిఓ కార్యాలయ సమీపంలో రోడ్డుపై ధర్నా నిర్వహించారు. రైతులకు మద్ధతుగా ఎంపిపి బైఠాయించారు. తాసీల్దార్ జీవాకర్ రెడ్డి, ఎస్ఐ నరేష్‌లు వచ్చి రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోవడంతో ఆందోళన యధేచ్ఛగా ఐదు గంటల పాటు నిర్వహించారు. రోడ్లపై భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఈసందర్భంగా ఎంపిపి మల్హర్‌రావు మాట్లాడారు. రైతుల ధాన్యం తూకం వేసిన వెంటనే నిర్వాహకులు రశీదు ఇవ్వాలన్నారు. ధాన్యం ఎలక్ట్రానిక్ కాంటాలతోనే తూకం వేసి బస్తాకు 40కిలోల 700ల గ్రాములతో మాత్రమే చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. నిర్వాహకులు రైస్ మిల్లర్లతో కుమ్మక్కై క్వింటాలు ధాన్యానికి 6కిలోల నుంచి 8కిలోల వరకు దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు కిలోల తరుగు పేరుతో కాంటాలు పెట్టిన రైతుల ధాన్యాన్ని సైతం బస్తాకు నాలుగు కిలోలు మిల్లర్లు కటింగ్ చేశారని, స్థానిక మిల్లర్లకు అలర్ట్‌మెంట్ లేదని రైతులను నిర్వాహకులు భయాందోళనకు గురి చేస్తున్నట్లుగా రైతులు చెప్పారు. రైతుల ఆందోళనతో ఎట్టకేలకు జిల్లా సివిల్ సప్లై డిటీ అనిల్, కో-డిటీ రజాక్ దిగి వచ్చారు. ఎంపిపితో పాటు రైతులు ఆందోళనను విరమించాలని కోరారు. అయిన రైతులు వినలేదు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం సేకరణ చేస్తేనే ఆందోళన విరమిస్తానడంతో అధికారులు అలాగే కొనుగోలు చేస్తామన్నారు. దీంతో రైతులు ఆందోళనను విరమించి కొనుగోలు కేంద్రాల్లోకి అధికారులను తీసుకెళ్లారు. అధికారులు కళ్లాలను పరిశీలించి మాట్లాడారు. నిబంధనల ప్రకారం ప్యాడి క్లీనర్ చేసి, మ్యాచ్ 17 వచ్చిన ధాన్యాన్ని ఒక బస్తాకు 40కిలోల 700గ్రాములు, తూకం వేసిన వెంటనే రైతుకు రశీదు, ఎలక్ట్రానిక్ కాంటాలు మాత్రమే వాడటం, రెండు రోజుల్లో 60లారీల ధాన్యం సేకరణ, చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. నిర్వాహకులు ఎవరైనా నిబంధనలు పాటించకుంటే తమకు ఫిర్యాదు చేయాలని కోరారు. ఈధర్నాలో సుమారు 200మంది రైతులు పాల్గొన్నారు.

## ఆలయ పునర్నిర్మాణానికి విరాళం అందజేత

*కాటారం, డిసెంబర్ 19, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల భక్తాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి గారెపల్లి గ్రామానికి చెందిన అడువాల శారధ-సమ్మయ్య దంపతులు రూ.10,016/-లను సోమవారం విరాళంగా అందజేశారు. ఈసందర్భంగా ఆలయ పునర్నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో సమ్మయ్య దంపతులను శాలువాతో ఘనంగా సన్మానింపజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ పునర్నిర్మాణ కమిటీ బాధ్యులు కొట్టె శ్రీహరి, జక్కు మొగిలి, పసుల రాంచంద్రం, కొట్టె జనార్ధన్, కొట్టె శంకరయ్య, తోట రాజేష్, పసుల శంకర్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లను వెంటనే జరుపాలి

**-సీనీయర్ కాంగ్రెస్ నాయకులు ఆత్మకూరి స్వామి యాదవ్**

*కాటారం, డిసెంబర్ 19, ప్రభాతవార్త*



మండలంలో వరికోతలు పూర్తయి ధాన్యం కళ్లల్లో ఉన్నాయని, నెల రోజులు గడుస్తున్నా కానీ కొనుగోళ్లు జరుగుత లేవని సీనీయర్ కాంగ్రెస్ నాయకులు ఆత్మకూరి స్వామి యాదవ్ ఆరోపించారు. ఇంకా మండలంలో కొన్ని కొనుగోలు కేంద్రాలు ప్రారంభమే కాలేదని అన్నారు. మానిటరింగ్ చేయాల్సిన సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. రెండు రోజుల్లో కొనుగోళ్ల ప్రారంభం కాకపోతే రైతులు పద్దె సంఖ్యలో కలెక్టరేట్ ముట్టడి చేయాల్సి ఉంటుందని అన్నారు. కావున అధికారుల పర్యవేక్షణ చేసి ధాన్యం కొనుగోళ్లు చేయాలని డిమాండ్ చేశారు.

## అయ్యప్ప ఆలయంలో రేపు మహ పడిపూజ

*కాటారం, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల శ్రీ ఆనంద ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో రేపు బుధవారం సాయంత్రం 7గంటలకు కముటాల రాధిక-రవీందర్ స్వామి దంపతులచే శ్రీశ్రీశ్రీ సంఘనబట్ల నరహరి శర్మ ఆధ్వర్యంలో మహ పడిపూజ మహోత్సవం వైభోవోపేతంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సోమవారం ప్రకటనలో పేర్కొంది. కావున మాలధారణ స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు.

## వైభవోపేతంగా మల్లిఖార్జున స్వామి బోనాలు

*కాటారం, డిసెంబర్ 19, ప్రభాతవార్త*



కాటారం మండలంలోని నస్తూర్ పల్లిలో వైభవోపేతంగా మల్లిఖార్జున స్వామి బోనాల జాతరను సోమ వారం నిర్వహించారు. జాతరకు సుదూర ప్రాంతాల నుండి భక్తులు విచ్చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. ఉదయం నుండి ఎంతో నియమ నిష్టలతో ఉండి పాడి పంటలు, కుటుంబ సభ్యులు అందరూ సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నారు. శివసత్తులు పూనకాలతో తులతూగారు. సాయంత్రం వేళ బోనాల జాతరలో మహిళలు బోనమెత్తుకొని ఆలయం చుట్టు ప్రదక్షిణలు చేశారు. దీంతో ఆలయ సమూహం అంతా భక్తి పారవశ్యంతో తులతూగింది.

# సమస్యలపై గళమెత్తిన ప్రజాప్రతినిధులు

**-వాడీవేడీగా జరిగిన మండల సభ**

**-సమస్యల పరిష్కారం కోసం అధికారులపై మండిపాటు**

**-అధికారులు జవాబుదారీతనంతో ఉండాలని సూచన**

*కాటారం, డిసెంబర్ 19, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం ఎంపిపి పంతకాని సమ్మయ్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. మండల సభలో ఆయా సమస్యలపై ప్రజాప్రతినిధులు గళమెత్తారు. అధికారులు జవాబుదారితనంతో ఉండాలని పలువురు ప్రజాప్రతినిధులు సూచించారు. మండలంలో అనుమతులు లేని ఆసుపత్రులు అనేకం పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయని సభ దృష్టికి తీసుకు వచ్చారు. రైతువేదికలు, మరుగుదొడ్లు, కల్తీ విత్తనాలు, ఎరువులు, మిషన్ భగీరథ, విద్యుత్ సమస్యలపై సభ ద్వారా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఏడిఈ ప్రజలకు అందుబాటులో ఉండకుండా ఉంటున్నారని, నిర్లక్ష్యంగా ఉంటున్న అధికారులకు శాఖ పరమైన చర్యలకు తీర్మాణం చేశారు. విద్యా శాఖ, మన ఊరు-మన బడి పనులు నత్తనడకన సాగుతున్నాయని, విద్యార్థులు తక్కువ, ఉపాధ్యాయుల లేమి ఉంటుందని అన్నారు. అనుమతులు లేని ఆసుపత్రులు, గర్భిణులకు పోషకాహారం కిట్లు, క్రీడా మైదానం, ఇంటిగ్రేటెడ్ కూరగాయాల మార్కెట్ ఏర్పాటుకై తీర్మాణాలు చేశారు. ఆర్అండ్‌బి రోడ్లు, ముంపు బాధితులు, మరమ్మతులు, చెరువు శిఖంలు ఆక్రమణ, హద్దులు తదితర విషయాలపై అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరారు. దామెరుకుంటలోని బాలుర హస్టల్‌ని కాటారంకు తరలించాలని కోరారు. చెరువులకు చేప పిల్లలను ఆలస్యంగా పంపడంతో పాటు చిన్నవి పంపడంతో నష్టం వాటిల్లే అవకాశం ఎక్కువగా ఉందని సభ ద్వారా సూచించారు. ఈసమావేశంలో ఎంపిపితో పాటు ఎంపిఓ ఆర్.ఉపేంద్రయ్య, వైస్ ఎంపిపి చీర్ల తిరుమల, ఎంపిటీసీలు తోట జనార్ధన్, ఉడుముల విజయ రెడ్డి, బండం రాజమణి, సర్పంచ్‌లు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మాజీ శాసనసభ్యునిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి

**-కాటారం ఎంపిటిసీ-3 జాడీ మహేశ్వరి-రమేష్**

*కాటారం, డిసెంబర్ 19, ప్రభాతవార్త*



గత మూడు నాలుగు రోజుల క్రితం మహదేవపూర్ మండలం అన్నారం గ్రామ ఎక్స్‌రోడ్డు వద్ద దళిత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహేబ్ అంబేద్కర్ విగ్రహన్ని అసంపూర్ణంగా ఉన్న, ఒక వ్యక్తి జ్ఞాపకార్థంగా(స్మారకంగా) కట్టిన స్థూపంపై వారి అనుచరులతో అటవీ ప్రాంతంలో పెట్టించి, అవమాన పరిచిన వ్యక్తి మంథని మాజీ శాసన సభ్యులేనని కాటారం ఎంపిటీసీ-3 జాడీ మహేశ్వరి-రమేష్ సోమవారం ప్రకటనలో ఆరోపించారు. ఇప్పటికే దళితులు చిన్నచూపుగా చూస్తున్నారంటే, మరో పక్క అంబేద్కర్ విగ్రహన్ని ఊరు అవతల అటవీ ప్రాంతంలో పెట్టించిన ఘనత మాజీ శాసన సభ్యునికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. బహుజన వాదం పేరుతో దళితులను హత్య చేసిన చరిత్ర తనకే చెందుతుందని తెలిపారు. దళితులను కించపరిచే విధంగా, అంబేద్కర్ విగ్రహన్ని ఊరు అవుతల పెట్టించిన మంథని మాజీ శాసన సభ్యునిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని పోలీస్ యంత్రాంగాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. బహుజన వాదం పేరుతో అంబేద్కర్ విగ్రహన్ని అటవీ ప్రాంతంలో పెడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. అంబేద్కర్‌పై అంత ప్రేమ ఉంటే ప్రతి దళిత వాడలో అంబేద్కర్ విగ్రహన్ని ప్రతిష్టిం చాలని సూచించారు. కానీ అంబేద్క ర్‌ని అవమానించిన తరుణంలో మంథని నియోజకవర్గ దళితులు తగిన గుణ పాఠం చెబుతారన్నారు. ఇప్పటికైనా పోలీసు, రెవెన్యూ యంత్రాంగం స్పందించి అటవీ ప్రాంతంలో ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహన్ని సురక్షిత ప్రాంతానికి తరలించాలని డిమాండ్ చేశారు. లేని యెడల రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం బాధ్యత వహించాల్సి వస్తుందని తెలిపారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# గో సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**-లలిత నర్సింగ్ హోమ్ నిర్వాహకులు డా.లలితాదేవి రాజేశ్వర ప్రసాద్**

**-గోశాల విస్తరణ పనులకు భూమి పూజ**

*గణపురం, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

గో సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పరకాల లలిత నర్సింగ్ హోమ్ నిర్వాహకులు డా,లలితాదేవి రాజేశ్వర ప్రసాద్ దంపతులు అన్నారు. కోడూరు మల్లేశం జ్ఞాపకార్థం ఆలయ ప్రాంగణంలో విస్తరించనున్న గోశాల పనులకు సోమవారం భూమి పూజ నిర్వహించారు. పరకాల వాస్తవ్యులు కీ.శే కోడూరు మల్లేషం జ్ఞాపకార్థం వారి కుమారులు డా.కోడూరు నవీన్ కుమార్ సుమతి దేవి దంపతులు, డా.ప్రవీణ్ కుమార్ దీప రేఖ దంపతులతో పాటు లలితాదేవి రాజేశ్వర ప్రసాద్ దంపతులు సుమారు రెండు లక్షలతో గోశాల విస్తరణ పనులు చేపట్టారు. ఈసందర్భంగా మొదట స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టు వస్త్రాలను లలితా దేవి దంపతులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..అంతరించి పోతున్న గో సంపదను తిరిగి వాటి సంతతిని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. చారిత్రక కోటగుళ్ల సంరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా గోశాల గోమాలతకు పండ్లను అందజేశారు. పూజాకార్యక్రమాల అనంతరం అర్చకులు నరేష్ లలితాదేవి రాజేశ్వర ప్రసాద్ దంపతులను ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.



# అంబేద్కర్ విగ్రహం పెట్టడం హర్షించదగ్గ విషయం

**-అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆత్కూరి బాలరాజు**

*కాటారం, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

మహదేవపూర్ మండలంలోని అన్నారం మూల మలుపు వద్ద ఉన్న గద్దెపై డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం పెట్టడం హర్షించ దగ్గ విషయమని అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆత్కూరి బాలరాజు, బొబ్బిలి వెంకటయ్య, మాల మహనాడు జిల్లా యూత్ అధ్యక్షులు చకినాల ప్రశాంత్ ప్రకటనలో తెలిపారు. మహరాష్ట్ర నుండి తెలంగాణను కలుపుతూ వెళ్లే జాతీయ రహదారి ప్రాంతంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం, ఎవరూ చేసినా అది సరైందేనని అన్నారు. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటును విమర్శించే నాయకులు ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని, జాతీయ రహదారి వెంట ఇతరుల పేర్లతో ఉంటే అక్కడ అడవి ఉన్న విషయం గుర్తుకు రాదా అని ప్రశ్నించారు. అంబేద్కర్‌ను ఏర్పాటు చేస్తేనే అక్కడ అడవి గుర్తుకు వస్తుందా అని అన్నారు. బహుజన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ఓట్లను వేసుకొని ఎమ్మెల్యే అయిన శ్రీధర్‌బాబు ఇప్పటికైనా స్పందించి ఏర్పాటు చేసినటువంటి చిన్న అంబేద్కర్ విగ్రహ స్థానంలో అంబేద్కర్ నిలువెత్తు కంచు విగ్రహన్ని ఏర్పాటు చేసి మంథని నియోజకవర్గ బహుజనుల రుణం తీర్చుకోవాలని డిమాండ్ చేశారు. విగ్రహన్ని ఆప్రాంతం నుండి తీస్తే మంథని నియోజకవర్గ వ్యాప్తంగా అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.

# కాలనీలలో పర్యటించిన ఎమ్మెల్యే

*భూపాలపల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 16, 28 వార్డులలో సోమవారం ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి పర్యటించి కాలనీ వాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా సైడు కాల్వల నిర్మాణం, కోతుల బెడద తదితర సమస్యలను ఎంఎల్ఏ దృష్టికి తీసుకుపోయారు. అదే విధంగా సీఎం సహాయనిధి నుండి విడుదల అయిన చెక్‌లను లబ్ధిదారులకు నేరుగా అందజేశారు. ఈకార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్ధూ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, టిఆర్ఎస్ పట్టణ అద్యక్షుడు కటకం జనార్ధన్, నాయకులు బెడ్డల పోశం, డాక్టర్ బాలరాజు, బాపురావు, ఎండి ఇర్ఫానీ, మేనం తిరుపతి, నాగుల దేవేందర్‌రెడ్డి, కేవి అశోక్ ఉన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని 100 పడకల ఆసుపత్రిని సోమవారం ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. దవాఖనలో రోగులకు అందుతున్న చికిత్స, సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్, ఉద్యోగుల హాజరు పట్టికను పరిశీలించారు. అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలను చూసిన ఎంఎల్ఏ ఉద్యోగులపై అసహనం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో ఉద్యోగులు గైర్హాజర్ కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.



# మిట్టపల్లి మిత్రమండలి ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ

*చిట్యాల, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

కీ.శే మిట్టపల్లి నరసయ్య ఎనిమిదవ వర్ధంతి సందర్భంగా మిట్టపల్లి మిత్రమండలి ఆధ్వర్యంలో స్థానిక సివిల్ అసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్ తండ్రి టేకుమట్ల మడంలంలోని వెల్లంపల్లి గ్రామంలో ఎంతోమందికి చేయూతనిచ్చారని నిర్వాహకులు తెలిపారు. అతని ఆశయాన్ని కొనసాగిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి వూద్యుడు సంతోష్, హెడ్ నర్స్ విజయ కుమారి, స్టాఫ్‌నర్స్ సునీత, ఎమ్మెన్వో చంద్రశేఖర్, కటుకూరి నరేందర్, నిర్వాహకులు మాస్ రమేష్, పుల్ల సతీష్, శైలేందర్, సదయ్య, గురుకుంట్ల కిరణ్, ఆకుల రాజు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



## బదిలీపై వెళ్తున్న పంచాయతీ కార్యదర్శికి ఘన సన్మానం

*మహముత్తారం, డిసెంబర్ 19, ప్రభాతవార్త*



మహముత్తారం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తించిన మల్లిఖార్జున్ బదిలీపై కాటారం మండలకు వెళ్తున్న సందర్భంగా గ్రామ పంచాయతీ పాలకవర్గం, పంచాయతీ సిబ్బంది, ప్రజలు ఘనంగా శాలువాలు, పూలబోకేతో సన్మానించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మందల లత, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, జెడ్పీటీసీ శారధ, ఎంపిడిఓ ఏలేశ్వరం రవీంద్రానాథ్, ఎంపిఓ మహకళ మల్లిఖార్జున రెడ్డి, మాజీ జెడ్పీటీసీ, మాజీ ఎంపిపి, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రజలు, సిబ్బంది పాల్గొన్నారు.

## నర్సరీ పనులను పరిశీలించిన మండల అధికారులు

*మహముత్తారం, డిసెంబర్ 19, ప్రభాతవార్త*



మంలంలోని కొర్లకుంట గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేస్తున్న నర్సరీ, పల్లె ప్రకృతి వనంను సోమవారం యంపిడిఓ ఏలేశ్వరం రవీంద్రానాథ్, యంపిఓ మహకళ మల్లిఖార్జున్ రెడ్డి పరిశీలించారు. ఈసందర్భంగా నర్సరీలో బ్యాగ్ ఫల్లింగ్, ఎర్ర మట్టి తదితర విషయాలపై పలు సూచనలు చేశారు.

## హ్యాండ్ వాష్ స్టేషన్ ఏర్పాటు అభినందనీయం

*చిట్యాల, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

చిట్యాల మండలకేంద్రంలోని సామాజిక ఆసుపత్రిలో యూనిసెఫ్ వారి సహకరాంతో కేర్ ఇండియా సందస్థ హ్యాండ్ వాష్ స్టేషన్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆసుపత్రి వైద్యులు శ్రీకాంత్, సంతోష్‌లు అన్నారు. హ్యాండ్ వాష్‌తోనే సంపూర్ణ ఆరోగ్యం అలవడుతుందన్నారు. ప్రతి రోగి హ్యాండ్ వాష్ తప్పకుండా చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటీసీ దెబ్బెట అనిల్, కేర్ ఇండియా సిబ్బంది గోపగాని సదానందం, దేవేందర్, తేజ, ఆసుపత్రి సిబ్బంది గురుకుంట్ల కిరణ్, ఉప్పుల కిరణ్ తదితరులు ఉన్నారు.



# ఆ నాయకునికి ట్రాఫిక్ నిబంధనలు వర్తించవా?

**- నడిరోడ్డుపై వాహనాన్ని నిలిపిన పట్టించుకోని ట్రాఫిక్ పోలీసులు**

*మహబూబాబాద్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:*

కేంద్రంలో అధికారం ఉందని గత ఎన్నికల్లో మహబూబాబాద్ అసెంబ్లీ నుండి ఓ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందిన ఓ నాయకుడు సోమవారం సాయంత్రం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నెహ్రూసెంటర్ నుండి రైల్వే స్టేషన్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై ట్రాఫిక్ నిబంధనలు ఉన్నప్పటికీ అవేమి పట్టించుకోకుండా సుమారు 6:08 ని॥లకు నడి రోడ్డుపై తన వాహనాన్ని నిలుపుదల చేసి పక్కనే నిలుచొని తమ కార్యకర్తలతో నిరంతరం చర్చలు జరిపారు. ఇదిలా ఉండగా అదే సమయంలో ట్రాఫిక్ ఎస్సై అదే మార్గంలో వెళ్లినప్పటికీ నడిరోడ్డుపై నిలుపుదల చేసిన కారును చూసినా కూడా చూడనట్లుగా వ్యవహరించడం పట్ల అక్కడే ఉన్న కొంతమంది ప్రజలు చర్చించుకుంటున్నారు. అయితే అదే సామాన్య వ్యక్తులు ద్విచక్ర వాహనాన్ని తప్పిదారి రోడ్డు ప్రక్కన నిలుపుదల చేస్తే వెంటనే ట్రాఫిక్ పోలీసులు వచ్చి జరిమానా విధిస్తారు. అదే నాయకుని వాహనం రోడ్డుపై నిలుపుదల చేస్తే ఎలాంటి జరిమానాలు ఉండవా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




## ప్రజల వినతులను త్వరితగతిన పరిష్కరించాలి

*మహబూబాబాద్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:*

జిల్లాలో ప్రజలు వివిధ సమస్యలపై ప్రజావాణిలో విన్నవించుకున్న వినతులను పరిశీలించి పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్‌తో కలిసి ప్రజల నుండి వినతులను స్వీకరించారు. గూడూరు మండలంలోని గాజుల గట్టు రైతులు 50 సం॥ల నుండి భూమిని సాగుచేసుకుంటున్నామని అధికారులు సర్వే చేసి పట్టా ఇప్పించాలని కోరారు. జిల్లా కేంద్రంలోని కొండపల్లి గోపాల్‌రావు నగర్ కాలనీకి చెందిన శ్రీనివాస్ బాబాగుట్టకు ఎదురుగా ఉన్న ప్రభుత్వ బావి చుట్టూ ఉన్న 300 గజాల భూమి ఆక్రమణలకు గురి కాకుండా కాపాడాలని కోరారు. కేసముద్రం మండలంలోని మహ్మూద్‌పట్నం రెవెన్యూ గ్రామంలో కలిసి ఉన్న అమీనాపురం గ్రామాన్ని ప్రత్యేక రెవెన్యూ గ్రామంగా గుర్తించాలని మహేందర్ రెడ్డి, విష్ణువర్ధన్‌లు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.



## జిల్లా అధ్యక్షునికి ఘనస్వాగతం

*ప్రభాతవార్త ప్రతినిది మహబూబాబాద్*

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడుగా తిరిగి అదిష్టానం జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డినే నియమించింది. నూతన జిల్లా అధ్యక్షుడుగా ఎన్నికయైన తర్వాత మెదటి సారి సోమవారం జిల్లాకేంద్రంకు వచ్చిన అధ్యక్షుడికి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం చెప్పారు. ఈసందర్భంగా భరత్ చందర్‌రెడ్డిని గజమాలతో ఘనంగా సత్కరించారు. కార్యకర్తలు బోకేలను అదేవిదంగా శాలువాలతో సన్మానించారు. ఈసందర్భంగా జిల్లాఅధ్యక్షుడు మాట్లాడుతూ పిసిసి అధ్యక్షులు అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోనే మానుకోట గడ్డపై కాంగ్రెస్ పార్టీగెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరారు. తనపై నమ్మకం ఉంచి తిరిగి మరోసారి అవకాశం ఇచ్చిన అదిష్టానంకు దన్యవాదములు తెలిపాడు. మాహబూబాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ భూక్యా మురళీనాయక్ మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచెయ్యాలని కోరారు . ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మాజీ పిసిసి సభ్యులు దశ్రునాయక్ ,బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు మిట్టకంటి రాంరెడ్డి, అంబటి మహేందర్ రెడ్డి ,అశోక్, చలమల్ల నారాయణ, పోతురాజుతోపాటు అన్ని మండలాల నాయకులు కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. కోసమేరుపు ఏమిటంటే ఈ కార్యక్రమంలో బలరాంనాయక్, బెల్లయ్యనాయక్, రాధ మద్దతుదారులు కన్పించలేదు.



## గార్లలో భక్తిశ్రద్ధలతో ఘనంగా అయ్యప్పస్వాముల యిరుముళ్ళు

**-అయ్యప్ప శరణుఘోశులతో మారుమ్రోగిన శివాలయం**

**-శబరిమలై బయలుదేరిన మాలధారణస్వాములు**

*గార్ల డిసెంబర్19 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని శ్రీభవాని సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో మండలంలోని శ్రీదర్మశాస్త్ర పీఠం 40మంది అయ్యప్ప మాలధారణదారణ స్వాములకు యిరుముళ్ళ కార్యక్రమం భక్తిశ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. స్థానిక శివాలయంలో సోమవారం గురుస్వామి రాంబాబు ఆద్వర్యంలో గురుస్వాములు వెంపటి దుర్గాప్రసాద్ గురుస్వామి, తోడేటి విజయరాముడు గురుస్వామి, తానం కొండల్‌రెడ్డిస్వామి, లతో కలిసి అయ్యప్ప మాలధారణ స్వాములకు స్వామియే శరణమయ్యప్ప అంటు శరణుఘోశుల స్మరణాల నడుమ భక్తి పరవశంతో ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప మాలధారణ దరించిన స్వాములు పీఠం ఏర్పాటు చేసుకొని నిత్యం సూర్యోదయానికి ముందు, సూర్యాస్తమ సమయాలలో, మద్యాహ్నం బిక్షకు ముందు చన్నీటి స్నానాలు ఆచరించి, సాత్విక ఆహారం తీసుకుంటు 41రోజులు కఠిన నియమాలు పాటిస్తు నిష్టతో పూజలు నిర్వహించడం జరిగింది. చేసిన దీక్ష శబరమల అయ్యప్ప స్వామి దర్శించుకొని మొక్కులు సమర్పించుకొనుటకు సంబందిత ఇరుముళ్ళు వేసుకొని అయ్యప్ప సన్నిదానంలో స్నానాలు ఆచరించి పదునెట్టాంబడి ఎక్కి మణికంఠను దర్శించుకొని ఇరుముడి సమర్పించుకోవడం జరుగుతుంది. ఇరుముడి ధరించిన గురుస్వాములు, అయ్యప్ప స్వాములను తమ బందువులు, భక్తులు దండలు వేసి మొక్కుకోవడం, స్వాముల, భక్తులు స్మరించిన అయ్యప్ప శరణాలతో శివాలయ ఆవరణమంతా మారుమ్రోగింది. స్వాముల బంధువులతో ఆలయం కిటకిటలాడింది. స్వాములు ఇరుముళ్ళు ముగిం చుకుని శబరిమలైకి పయనమయ్యారు. ఈకార్యక్రమంలో గురుస్వాములు వెంపటి దుర్గాప్రసాద్ స్వామి, తోడేటి విజయరాముడుస్వామి, కొండల్‌రెడ్డిస్వామి, ఉపేందర్‌స్వామి, గద, కత్తి, గంట, కన్నె స్వాములు ఉపేందర్‌స్వామి, రవీందర్‌స్వామి, కిషోర్‌స్వామి, రాముస్వామి, రవిస్వామి, రమేష్‌స్వామి, జయశంకర్‌స్వామి, అరుణ్‌స్వామి, అక్కి ఉపేందర్‌స్వామి, సంగిశెట్టి రజనికాంత్‌స్వామి, నిషాంత్‌స్వామి, నారాయణస్వామి, రూపేష్‌స్వామి, సతీష్‌స్వామి, బందువులు, తదితరులు పాల్గొన్నారు.

**యిరుముళ్ళ కార్యక్రమంలో పాల్గొన్న ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మన్ హరిసింగ్‌స్వామి:**

స్థానిక శివాలయంలో అయ్యప్ప యిరుముళ్ళ కార్యక్రమంలో ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ బాణోత్ హరిసింగ్ నాయక్ స్వామి పాల్గొని ముందుగా బ్రహ్మసూత్రం గలశివలింగాన్ని దర్శించుకొని స్వాముల యిరుముడులను దర్శించుకున్నారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, ఎంపిటిసి శీలంశెట్టి రమేష్, సర్పంచ్ ధరావత్ సక్రు, లింగాల ఉమేష్‌స్వామి, వల్లపుదాసు వెంకటేశ్వర్లు స్వామి, తదితరులు ఆయన వెంట ఉన్నారు.




మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు



## విక్రమ్ అశయాలను కొనసాగిద్దాం

*బయ్యారం డిసెంబరు 19 ప్రభాతవార్త:*

ఇటీవల పాముకాటు గురై మృతిచెందిన ఎన్‌డి జిల్లానాయకుడు విక్రమ్ మృతికి సోమవారం మండలంలోని బాలాజిపేటలో సంతాప సభ నిర్వహించారు .ఈ సంతాప సభలో ఎన్‌డి సబ్‌డివిజన్ కమిటి కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విక్రమ్ మరణం పార్టీకి తీవ్రనష్టమని అన్నారు. విక్రమ్ అశయసాదనకోసం ప్రతికార్యకర్త ముందుకు సాగాలన్నారు. ఈ సంతాపసభలో వెంట్రాంపురం బాలాజిపేట గ్రామస్తులు పాల్గోన్నారు.

## టిఎస్ యుటిఎఫ్ జిల్లా నూతన కమిటి ఏకగ్రీవ ఎన్నిక

*గార్ల, డిసెంబర్19 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని వర్తకసంఘ భవన్‌లో జరిగిన టిఎస్ యుటిఎఫ్ జిల్లా మహసభల సందర్భంగా జిల్లా నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగిందని ఎన్నికల అధికారి రాష్ట్రఆడిట్ కమిటి కన్వినర్ అవారి





శ్రీనివాస్ సోమవారం తెలిపారు. సంఘం జిల్లా అధ్యక్షులుగా ఎ. మురళికృష్ణ, ప్రధానకార్యదర్శిగా షేక్ యాకూబ్, ఉపాధ్యక్షులుగా డి.రమేష్, ఎన్.స్వప్న, కోశాధికారిగా నాగమల్లయ్య, కార్యదర్శులుగా నామ వెంకటేశ్వర్లు, జి.భద్రునాయక్, వీరస్వామి, వెంకన్న, భిక్షపతి, పి.మంజుల, హుస్సేన్, జనార్ధనచారి, ఎం.మంజుల, ఆడిట్‌కమిటి సభ్యులుగా బి.హరి, వెంకటేశ్వర్లు, సురేష్, వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్ కమిటి కన్వినర్‌గా బాబు, అకాడమిక్ కన్వినర్ యు.శ్రీనివాస్, మహిళా కమిటి కన్వినర్‌గా మల్లయ్య, సోషల్‌మిడియా కమిటి కన్వినర్‌గా షేక్.సలీం ,లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఉపాద్యాయుల సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వవిద్యారంగాన్ని కాపాడుకోవడమే కాక సంఘం మరింత బలోపేతానికి మావంతు కృషిచేస్తామని అద్యక్ష, ప్రధానకార్యదర్శులు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మండల బాధ్యులు భద్రునాయక్, మాచర్ల సుందర్‌కుమార్, భాస్కర్‌రావు, శివరాం ప్రసాద్, రాజేశ్వరీ, సుశీల, తదితరులున్నారు.

## రాజేష్ మృతి పార్టీకి తీరని లోటు

**- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:*

గత కొంతకాలం నుండి మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని 34వ వార్డు ప్రాంతానికి చెందిన మధుగాని రాజేష్ అకాల మరణం భాధాకరమని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోఇన ఆయన నివాసానికి వెళ్లి మృతదేహంపై కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో డా॥ మురళీనాయక్, ప్రసాద్ నాయక్, బండి శ్రీనివాస్, నీరుటి సురేష్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# రైస్ మిల్లుల ఏర్పాటుతో

### వరిధాన్యం నిల్వ సామార్థ్యం పెరుగుతుంది : ఎమ్మెల్యే శంకర్‌నాయక్

*నెల్లికుదురు (ఇనుగుర్తి), డిసెంబర్ 19, ప్రభాతవార్త*

రైస్‌మిల్లుల ఏర్పాటుతో వరిధాన్యం నిల్వ సామార్ధ్యం పెరిగి, రైతులు పండించిన వరిధాన్యంను ప్రభుత్వం కొనుగోలు చేయడానికి సులభం అవుతుందని, దీనితో నాణ్యమైన బియ్యంను ప్రభుత్వం సరఫరా చేయగలుగుతుందని స్థానిక ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు. సోమవారం ఇనుగుర్తి మండల కేంద్రం శివారులో నెల్లికుదురు జడ్పిటీసి మేఖపోతుల శ్రీనివాస్‌రెడ్డి, చిన్ననాగారం గ్రామానికి చెందిన బండారు శ్రీనివాస్‌ల సంయుక్తంగా నిర్మించిన రైస్ మిల్లును ఎమ్మెల్యే శంకర్‌నాయక్, సతీమణి సీతామహాలక్ష్మితో కలిసి ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో మానుకోట మున్సిపల్ చైర్మెన్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి, మార్నేని వెంకన్న, అర్‌ఎస్‌ఎస్ జిల్లా కోఆర్డీనేటర్ భూక్య బాలాజీ, నెల్లికుదురు మండల పిఏసిఎస్ చైర్మెన్లు కాసం లక్ష్మారెడ్డి, గుండా వెంకన్న, స్థానిక సర్పంచ్ రాం మూర్తి, పిఏసిఎస్ చైర్మెన్ దీకొండ వెంకన్న, నెల్లికుదురు సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడ్డి, చిన్నముప్పారం సర్పంచ్ చీకటి ప్రవీణ్ ,బ్రాహ్మణకొత్తపెల్లి సర్పంచ్ చింతకుంట్ల యాకయ్య, చిన్ననాగారం సర్పంచ్ గాయపు జయపాల్‌రెడ్డి, నల్లగుట్ట తండ సర్పంచ్ బీముడు, నెల్లికుదురు ఎంపిటీసి ఫోరం మండల అధ్యక్షులు బత్తిని అనీల్, ఎంపిటీసిలు కదిరే జగన్, కృష్ణయ్య నాయకులు బొంపెల్లి వెంకటేశ్వర్‌రావు, పింగిలి శ్రీనివాస్, బైరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత లేగదూడల పంపిణీ : మహేష్ అగర్వాల్

*నెల్లికుదురు, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

దేశానికి వెన్నెముకైన రైతాంగాన్ని ఆదుకొవడానికి పేదరైతులకు ఉచితంగా లేగదూడెలను పంపిణీ చేసున్నట్లు తెలంగాణ గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ అన్నారు. మండలంలోని బ్రాహ్మణకొత్తపెల్లి గ్రామంలో శ్రీఆంజనేయ గోశాల ఆధ్వర్యంలో 10మంది రైతులకు లేగ దూడెలను ఉచితంగా పంపిణీ మహేష్ అగర్వాల్ చేతుల మీదుగా స్థానిక వైస్‌ఎంపిపి జెల్ల వెంకటేష్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......నేడు రైతులు పంటల్లో వాడే రసాయనాలతో భూసారం తీవ్రంగా దెబ్బతినడంతో రసాయనాలతో పండించిన పంటలను మనం తీసుకొవడం ద్వార అనేక రకాలైన వ్యాదులు రావడానికి కారణమౌ తున్నాయన్నారు. దీనికితోడు రైతులకు వ్యవసాయంలో పెట్టుబడి పెరిగి తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేయబడుతున్నారన్నారు. అందుకే రైతులకు లేగదూడలను ప ంపిణీ చేయడంతో రైతులకు వాటినుండి వచ్చే మూత్రము, పేడ, గడ్డివంటి వాటితో సేంద్రీయ ఎరువు తయారై, ఈ ఎరువును వాడుకోవడం వలన రైతులకు రసాయన ఎరువుల వినియోగం తగ్గి, రైతులు ఆర్థికంగా బలపడాలన్నదే మా లక్ష్యం అన్నారు. తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కములేకర్ అరవింద్, వాద్య, గజానాయక్, గిరిజన ప్రజాసంఘం ఉపాధ్యక్షులు పవన్‌రాథోడ్, సేవాలాల్ మహారాజ్, ఉత్సవ సమితీ అధ్యక్షులు ఇరుకొండ రాము, గోరక్షధళ్, కేతావత్ హరిలాల్, దేవవతు నిరంజన్, గోరక్ష సమితీ ప్రతినిధులు యాకన్న, అనీల్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# కనీస మద్దతు ధరపై ఆందోళన : ఏఐకెఎంఎస్

*నెల్లికుదురు, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని కోరుతూ డిసెంబర్ 20నుండి 27వరకు ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ముంజంపెల్లి వీరన్న తెలిపారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ......ఇటీవల భద్రాద్రీ కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిర్వహించిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల పిలుపులో బాగంగా ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలుపుతూ సంబందిత గోడ పత్రికను ఆవిష్కరించారు. 2014లో స్వామినాథన్ కమిషన్ ప్రకారం రైతుల పంటలకు ప్రభుత్వాలు సరైన గిట్టుబాటు ధర కల్పించా లన్నారు. 2019లో రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని చెప్పిన మెడీ ప్రభుత్వం నేటి వరకు అమలు చేయడం లేదన్నారు. 60సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు వృద్దాప్య పెన్షన్ ఇవ్వాలని ఇలా పలుడిమాండ్లను చేశారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా అధ్యక్షులు ఇరుగు అనీల్, ఏఎఫ్‌టియు జిల్లా నాయకులు చింత నవీన్, యాకన్న, వెంకన్న, కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# పాఖాలయేటిపై హైలెవల్ బ్రిడ్జినిర్మాణానికి పూనుకోవాలి

### -టిజెఎస్ రాష్ట్రప్రధానకార్యదర్శి గోపగాని శంకర్‌రావు

*గార్ల, డిసెంబర్19 ప్రభాతవార్త:*

అవాస్తవ ప్రచారాలను మానుకొని రెండు పంచాయితీల పరిధి 12గ్రామాల ప్రజలు ఇబ్బందులను తొలగించేందుకు ఉపయోగకరంగా ఉండే పాఖాల యేటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణాన్ని తక్షణమే పూనుకోవాలని తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధానకార్యదర్శి గోపగాని శంకర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన బ్రిడ్జినిర్మాణ సాధన కమిటి సమావేశంలో ఆయన పాల్గొ న్నారు. ఈసందర్భంగా ఆయనతోపాటు కట్టెబోయిన శ్రీనివాస్, కందునూరి శ్రీనివాస్, జడ సత్యనారాయణ, మాళోత్ వెంకట్‌లాల్, గుండా వెంకటరెడ్డి మాట్లాడుతు బ్రిడ్జినిర్మాణానికి ప్రభుత్వం సుముఖంగా ఉందని నిధులు మంజూరైనాయని ప్రచారం చేసి నిర్మాణం చేపట్టక బ్రిడ్జి నిర్మాణంపై వాస్తవికతలేని అవాస్తవాలను ప్రచారం చేస్తు ప్రజలను భ్రమల్లో పెట్టడాన్ని కోరుకుంటున్నారన్నారు. గ్రామాల, ప్రజల అభ్యున్నతియే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని గొప్పలుచెప్పుకుంటు 10వేల మంది జనాభా రహదారి సక్రంగా లేక యేండ్ల తరబడి అనేక అవస్థలు పడుతున్నట్లు ప్రజాప్రతినిధులు తెలిసినా నిర్మాణం చేపట్టక నిర్లక్ష్యం వహించడం విడ్డూరంగా ఉందని, దీన్నిబట్టి చూస్తే ప్రజాసంక్షేమాన్ని గాలికి వదిలేసి గారఢిమాటలు, ఆచరణకు సాధ్యంకాని హామీలతో పాలన కొనసా గిస్తు న్నార న్నారు. బ్రిడ్జిమంజూరులో వాస్తవ వాస్తవాలను తెల్సుకోవడానికి రాష్ట్ర, జిల్లా స్థాయి మంత్రులను, అధికారులను కలవడానికి సాధనకమిటి కార్యచరణ రూపొందించిందన్నారు. ఇప్పటికైనా బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసి పూనుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో జిసక్రు, కందు నూరి ఈశ్వరలింగం, ఆడెపు వెంకటేశ్వర్లు, గౌనిభద్రయ్య, జస్వంత్, జంపా ల వెంకన్న, సర్పంచ్ కుషిని బాబురావు, జగదీష్, రవి, తదితరులున్నారు.




# తొర్రూరు వార్త

# రాష్ట్ర మహాసభలను జయప్రధం చేయండి : సిఐటియు

*నెల్లికుదురు, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

సిఐటియు రాష్ట్ర మహాసభలను జయప్రధం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ ఇసంపెల్లి సైదులు పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల




కేంద్రంలో సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఈ నెల 21, 22, 23తేదిల్లో సిఐటియు రాష్ట్ర 4వ మహాసభలను సిద్ధిపేటలో నిర్వహించుకోనున్నామన్నారు. మహాసభల్లో చివరిరోజు నిర్వహించే బారీ బహిరంగ సభకు కార్మీకులు, కర్షకులు, సంఘటిత, అసంఘటిత కార్మీకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ మండల కార్యదర్శి ఎండి దస్తగిరి, పుల్లయ్య, భూక్య బిక్షపతి, హమానీలు వెంకన్న, ఐలేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రేస్ జెండా ఎగురటం ఖాయం

*నెల్లికుదురు, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

డిసిసి అధ్యక్షులుగా జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి 2వ సారి ఏఐసిసిచే



ఏకగ్రీవంగా ఎన్నికై, బాద్యతలు స్వీకరించడం పట్ల మండలంలోని నెల్లికుదురు పిఏసిఎస్ డైరెక్టర్ గుగులోతు బాలాజీ నాయక్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పుష్పగుచ్ఛాన్ని అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....కాంగ్రేస్‌పార్టీకి భరత్‌చందర్‌రెడ్డి సేవలు అవసరమన్నారు. డిసిసిగా భరత్‌చందర్‌రెడ్డి నేతృత్వంలో రాబోవు ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ విజయఢంక మొగించి, మహాబాద్‌ను కాంగ్రేస్‌పార్టీ కైవసం చేసుకోవడం ఖాయమన్నారు.

# మొక్కల పెంపకంపై శ్రద్ధ చూపాలి

### - ఎంపీడీవో కేలోతు ధన్‌సింగ్

*మరిపెడ, డిసెంబర్ 19, ప్రభాతవార్త:*

గ్రామాల్లో నర్సరీలలో పెంచుతున్న మొక్కలపై సర్పంచులు, గ్రామ పంచాయితీ కార్యదర్శులు శ్రద్ధ చూపి ప్రభుత్వ లక్ష్యం మేరకు మొక్కలను పెంచాలని ఎంపీడీవో కేలోతు ధన్‌సింగ్ అన్నారు. సోమవారం మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలోని నర్సరీలలో మొక్కలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంట్లో చిన్న పిల్లలను పెంచినట్లు మొక్కలను పెంచాలన్నారు. అదేవిధంగా ప్రతి మొక్క మూడు నుండి 4 అడుగులు ఉండాలన్నారు. రోజు విడిచి రోజు నీరు మొక్కలకు పోయాలన్నారు. హరితాహారంలో మొక్కలను ప్రభుత్వ లక్ష్యంగా సిద్ధం చేయాలన్నారు. ఈ పరిశీలనలో సర్పంచ్ జినక మణి ఇద్దయ్య, ఏపివో మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధుల పట్ల అవగాహన ఉండాలి

*గూడూరు, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

ప్రజలకు సంక్రమించే వ్యాధులు వాటి నివారణ పట్ల ఆశా వర్కర్లు అవగాహన కలిగి ఉండాలని గూడూరు సిహెచ్‌సి సూపరిండెంట్ డాక్టర్



వీరన్న అన్నారు. ఇండక్షన్ ట్రెనింగ్ పేరుతో మూడు మండలాలకు చెందిన ఆశ వర్కర్లకు నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణా శిబిరాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. గూడూరు శివారు వడ్డెరిగూడెంలోని రైతు వేదిక భవనంలో ఏర్పాటు చేసిన ఈ శిక్షణా శిబిరంలో గూడూరు, తీగలవేణి, కొత్తగూడ, గంగారం, కోమట్లగూడెం పిహెచ్‌సిల పరిధిలోని 152 మంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ రోగులకు అత్యవసర సేవలను అందించే విశయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యవహరించాల్సిన పద్దతుల గురించి వివరించారు. ధీర ్ఘకాలిక వ్యాధులు, మానసిక రుగ్మతలు, వృద్దాప్య భాధలకు గురువుతున్న వారిని గుర్తించి వారికి తగిన సేవలందించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ వైద్య సేవలను విస్తృత పరచడంలో ఆశాల పాత్ర ప్రధానమైనదని, మూడు రోజుల శిక్షణ ద్వారా వైద్య పరమైన అన్ని విశయాలను తెలుసుకొని విజయవంతంగా విధులు నిర్వర్తించాలని ఆయన కోరారు. మొదటిరోజు శిక్షణా శిబిరంలో డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ, టిఓటి మెరీనా రత్నకుమారి, అన్నమేరి, చక్రి, డాక్టర్ సరోజన, లోక్యా, గణేష్ పాల్గొనా ్నరు.

## గాజులగట్టు సర్పంచ్ సస్పెన్షన్

### ఉపసర్పంచ్ చెక్‌పవర్ రద్దు

### పూర్వ కార్యదర్శిపై కూడా వేటు

*గూడూరు, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

గ్రామపంచాయతి నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారన్న అభియోగంపై మండలంలోని గాజులగట్టు గ్రామ సర ్పంచ్ పడిగె వసంతను ఆరు మాసాల పాటు సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసారు. అదే విధంగా ఇందుకు సహకరించిన ఉపసర్పంచ్ ఎలికట్లె వెంకన్న ఉమ్మడి చెక్‌పవర్‌ను రద్దు చేయడంతో పాటు అప్పట్లో ఇక్కడ పని చేసిన పంచాయతి కార్యదర్శిపై కూడా అధికారులు సస్పెన్షన్ వేటు వేసినట్లు తెలిసింది. గాజులగట్టు గ్రామపంచాయతిలో నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నట్లు కొందరు వార్డు సభ్యులు గత జనవరిలో జిల్లా పంచాయతి అధికారికి ఫిర్యాదు చేసారు. ఈ క్రమంలో కొనసాగిన విచారణల అనంతరం సర్పంచ్‌తో పాటు ఉపసర్పంచ్ తమ అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లు గుర్తించిన అధికారులు ఈ చర్యలు చేపట్టారు. గ్రామపంచాయతి పరిధిలో చేపట్టిన అభివృద్ది పనులకు చెల్లించవలసిన దానికంటే అదనంగా రూ.1.04 లక్షలు చెల్లించినట్టు విచారణలో వెల్లడైనందున తెలంగాణ పంచాయతిరాజ్ చట్టం-2018 ప్రకారం సర్పంచ్‌ను ఆ పదవి నుండి ఆరు మాసాల పాటు సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తన ఉత్తర్వులలో పేరొ ్కన్నారు. అదేవిధంగా ఉపసర్పంచ్ చెక్‌పవర్ కూడా రద్దు చేస్తున్నట్లు పేరొ ్కన్నారు. అయితే దీనిపై ఎలాంటి అభ్యంతరం ఉన్న వీరు గ్రామపంచాయతి ట్రిబ్యునల్‌కు 30 రోజుల్లో అప్పీల్ చేసుకోవచ్చని ఉత్తర్వులలో పేర్కొన్నారు. కాగా సస్పెన్షన్ వేటు పడినట్లుగా చెపుతున్న ఆ గ్రామ పూర్వ పంచాయతి కార్యదర్శి ప్రస్తుతం మహబూబాబాద్ మండలంలో విధులు నిర్వహిసు ్తన్నట్లు తెలిసింది.

## రాజకీయపార్టీలన్నీ ఆదివాసీలకు వ్యతిరేకమే

*గూడూరు, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

పాలక రాజకీయ పార్టీలన్నీ ఆదివాసీలకు వ్యతిరేకమేనని తుడుందెబ్బ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి ఆవేదన వ్యక్తం చేసారు. గూడూరులో సోమవారం జరిగిన ఆ సంఘ సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలోని టిఆర్ఎస్‌పార్టీ పోలవరం ప్రాజెక్టు, హరితహారం పేర్లతో ఆదివాసీలను బలిపశువులను చేసారని, కేంద్రంలోని బిజెపి ఆదివాసీ చట్టాలను నిర్వీర్యం చేయడంతో పాటు అటవీ సవరణ చట్టం తీసుకొచ్చిందన్నారు. గత పాలక కాంగ్రెస్‌పార్టీ లంబాడాలను ఎస్టీ జాబితాలో కలిపి ఆదివాసీల బ్రతుకులను ఛిద్రం చేసిందని ఆరోపించారు. ఇర ఎర్రజెండా పార్టీలు పోరాటాల పేరిట ఆదివాసీ ప్రాంతాలలోకి వలస వచ్చిన గిరిజనేతరులకు అండగా ఉండి ఆదివాసీల అస్థిత్వాన్ని దెబ్బతీసాయన్నారు. అందువల్ల ఆదివాసీలందరు రాజకీయ పార్టీలకు దూరంగా ఉంటూ ఆదివాసీ అస్థిత్వ ప్రజా గర్జన పోరాటాలకు శ్రీకారం చుట్టడం జరుగుతున్నదన్నారు. క్విట్ ఏజెన్సీ పేరుతో ఉద ్యమిస్తున్నామన్నారు. ఆదివాసీ ప్రజా ప్రతినిధులు బూర్జువా రాజకీయ పార్టీలకు బానిసలు కావద్దొన్నారు. ఈ సమావేశంలో పడిగె నాగేశ్వర్‌రావు, ఆలూరి రాజు, పడిగె మంగయ్య, కల్తీ శ్రీనివాస్, అల్లెం జంపయ్య, పొనుక రాందాస్, పులసం మునేష్

## విక్రం స్మారకస్థూపం ఏర్పాటుకు సహకరించాలి

*గూడూరు, డిసెంబర్ 19, ప్రభాతవార్త*

ఇటీవల పాముకాటుతో మృతి చెందిన న్యూడెమొక్రసీ పార్టీ తెలంగాణ నార్త్‌ఈస్ట్ రీజినల్ కమిటీ సభ్యుడు, మాజీ దళ కమాండర్ పెనక వెంకన్న



అలియాస్ విక్రం జ్ఞాపకార్థంగా చేపడుతున్న ఆయన స్మారకస్థూపం నిర్మాణం కొరకు అన్ని వర్గాలవారు సహకరించాలని ఆ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు కోరారు. విక్రం స్వగ్రామమైన జగన్నాయకులగూడెం క్రాస్‌రోడ్డు వద్ద స్థూప నిర్మాణం కొరకు నాయకులు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఎన్డీ నాయకులు మధు, వెంకన్న మాట్లాడుతూ పేద ప్రజల కొరకు వెంకన్న చేసిన పోరాటాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీ నాయకులు అయిలయ్య, పుల్లన్నలతో పాటు మండల నాయకులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

*గూడూరు, డిసెంబర్ 19, ప్రభాతవార్త*



మండలంలోని తేజావత్ రాంసింగ్ తండా గ్రామపంచాయతి పరిధిలోని నల్లబోడు తండాకు చెందిన సబావట్ సామ్య ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను బిజెవైఎం జిల్లా అధికార ప్రతినిధి భాస్కర్‌నాయక్ పరామర్శించారు. నిరుపేద జీవితం గుడుపుతున్న కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా 50 కెజీల బియ ్యం అందజేసారు. కార్యక్ర మంలో రాజు, రావుజా, రమేష్, శ్రీను పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి

### - వైద్యులు కె. చంద్రశేఖర్

*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:*

సమాజంలో ప్రతి విద్యార్థి క్రమ శిక్షణతో చదివినప్పుడే భవిష్యత్తు బాగుంటుందని ప్రభుత్వ వైద్యులు కె. చంద్రశేఖర్ అన్నారు. సోమవారం మండలంలోని కంబాలపల్లి గ్రామంలో ప్రభుత్వోన్నత పాఠశాలలో జిల్లా స్థాయి గణిత ప్రతిభ పాఠవ పరీక్ష నిర్వహించారు. ఇందులో జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారులు విత్తనాల సుధాకర్, ముదిగిరి సదయ్యులు హాజరై గణిత ప్రతిభ పరీక్షలలో ప్రశ్నా పత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ గణిత అభివృద్ధి పైననే దేశాభివృద్ధి ఆధారపడి ఉందని, గణితంలో వెనుకబడితే దేశాభివృద్ధి కూడా కుంటుపడుతుందన్నారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి గణితంపై ఆసక్తి పెంచుకొని పట్టు సాధించాల్సిన అవసరం ఉందన్నారు. గణితంలో రాణించినవారు మిగతా విషయాలలో ముందుంటారని పేర్కొన్నారు. అనంతరం ప్రతిభ కనబర్చిన వివిధ పాఠశాలలకు సంబంధించిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు మాధవపెద్ది వెంకట్ రెడ్డి, అశోక్ రెడ్డి, అనుమాల వెంకటేశ్వర్లు, గణిత ఫోరం ప్రధాన కార్యదర్శి తాడూరి మాధవాచారి, కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు కె. అశోక్, సభ్యులు తండ సదానందం, అల్లి సతీష్, నరేష్ కుమార్, కోడూరు శ్రీనివాస్, రవి, నరేందర్, ఉప్పలయ్య, శ్యాంప్రసాద్, ఉపేందర్, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.






## పెండింగ్ సబ్సిడీ ఋణాలను అమలు చేయాలి

*మహబూబాబాద్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:*

పెండింగ్‌లో ఉన్న సబ్సిడీ ఋణాలను వెంటనే మంజూరు చేయాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యరద్శి నర్రా శ్రావణ్



అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో భాగంగా నాయకులతో కలిసి అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్‌కు వినతి పత్రం అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ షెడ్యూల్ కులాల అభివృద్ధి కోసం చేపట్టిన ఋణాలను మంజూరు చేయడంలో జాప్యం జరుగుతుందని, 2018 నుండి 2022 వరకు ఋణాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన దళితబంధు పథకం లబ్దిదారుల ఎంపిక ప్రజాప్రతినిధుల ద్వారా కాకుండా కలెక్టర్ స్థాయి సమక్షంలో అధికారులే ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి వంకాయలపాటి చిరంజీవి, కూరాకుల పాల్, చుక్క ఎల్లయ్య, మంద శంకర్, పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్సీ కుటుంబ సభ్యులను పరామర్శించిన నాయకులు

### - మహబూబాబాద్ ఎమ్మెల్యే సతీమణి బానోత్ సీతామహాలక్ష్మి

*మహబూబాబాద్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:*

మాజీ ఎమ్మెల్సీ వెడవెల్లి వెంకట్ రెడ్డి సతీమణి వెంకటమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను సోమవారం మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సతీమణి డా॥ బానోత్ సీతామహాలక్ష్మి సీరోలు



గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించి పరామర్శించారు. అనంతరం వెడవెల్లి వెంకటమ్మ కుటుంబ సభ్యుల మధ్య లేకపోవడం చాలా బాధాకరమని వారికి తీరని లోటన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆమె వెంట మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఫరీద్, బిఆర్ఎస్ నాయకులు మార్నేని వెంకన్న, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు యాళ్ల మురళీధర్ రెడ్డి, మల్లు మహేందర్ రెడ్డి,పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మిక సంఘం సమావేశాన్ని జయప్రదం చేయాలి

*మహబూబాబాద్ అగ్రికల్చర్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:*

నేడు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల వెంకన్న సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల మల్లేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయ సారధి హాజరవుతున్నారని, అందుకు సంఘ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

# క్రీస్తు బోధనలు అనుసరణీయం

◆బల్దియా మేయర్, కమీషనర్
◆జేపీసీ ఆధ్వర్యంలో ప్రీ-కిస్మస్ వేడుకలు
◆కేక్ కట్ చేసిన నగర మేయర్ కమీషనర్

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

ఏసు క్రీస్తు బోధనలు సదా ఆచరణీయం అని బల్దియా మేయర్ గుండు సుధారాణి, నగర కమీషనర్ పి.ప్రావీణ్య అన్నారు. ప్రీ-క్రిస్మస్ వేడుకల్లో భాగంగా బల్దియా జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో సోమవారం ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మేయర్, కమీషనర్ ప్రావీణ్యలు ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు సుమారు వారం రోజుల పాటు నిర్వహిస్తారని, గత 17 సంవత్సరాలుగా ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేయడం హర్షణీయం అని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్వమత సమానత్వం పాటిస్తు అన్ని మతాలకు సమాన ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని, దసరా, రంజాన్, క్రిస్మస్ పర్వదినాల సందర్భంగా వస్త్రాలను అందజేయడం జరుగుతుందని సర్వమత సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం



పనిచేస్తుందని మేయర్ అన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ దయ క్షమాగుణం కలిగి ఉండాలని, కుటుంబ సభ్యులతో సంతోషంగా పండుగ జరుపుకోవాలని, ఉద్యోగుల కోరిక మేరకు క్రిస్మస్ పండగంటే ముందే జీతాలు అందేలా చూడాలని అదనపు కమీషనర్‌ను ఆదేశించడం జరిగిందని, పండగ సందర్భంగా కార్పోరేషన్ ప్రధాన కార్యాలయంను అందంగా అలంకరించడం జరుగుతుందన్నారు. జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వస్త్రాలను మేయర్ కమీషనర్‌లు నాల్గవ తరగతి సిబ్బందికి అందజేశారు. ప్రజలు, ఉద్యోగులు



సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షిస్తూ పాస్టర్ విక్టర్ బాబు నేతృత్వంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ రవీందర్ యాదవ్, ఉప కమీషనర్లు అనిస్ ఉర్ రషీద్, జోనా, సీపీ వెంకన్న సీఎంహెచ్ఓ డాక్టర్ జ్ఞానేశ్వర్, ఎంహెచ్ఓ రాజేష్, జేఏసీ అధ్యక్షులు గౌరీ శంకర్, కార్యవర్గ సభ్యులు రాజారపు భాస్కర్, సర్జన్ రాజు, బొట్ల రమేష్ గోల్కొండ శ్రీను, బాకం సంతోష్, సురేష్, సునీల్ పాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు తొగర్రాయి విద్యార్థి ఎంపిక

దుగ్గొండి, డిసెంబర్ 19, ప్రభాతవార్త



మండలంలోని తొగర్రాయి హైస్కూల్‌కు చెందిన సాంబారి శ్వేత వ్యాసరచన పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఎంపిక య్యారని ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరచారి అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ఈ నెల 17న శంబూనిపేటలో జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ద్వితీయ బహుమతి గెలుపొందారన్నారు. హన్మకొండ ఆర్ట్స్ కళాశాలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ గోపి, డీఈవో వాసంతి, నోబెల్ అవార్డు గ్రహీత కైలాష్‌సత్యార్థి చేతుల మీదుగా ప్రశంస పత్రం అవార్డును అందుకున్నారన్నారు. అనంతరం విద్యార్థినిని శాలువాలతో ఘనంగా సత్కారం చేశారు. నాగేశ్వర చారి మాటాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సారయ్య, సుశీల, రఘు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నర్సంపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త




ముగ్ధపురం గ్రామంలోని చీకటి ప్రసాద్ గౌడ్ అకాల మరణం చెందగా వారి మిత్రులంతా కలిసి ప్రసాద్ కూతురులకు 35,000 రూపాయలను పోస్ట్ ఆఫీస్‌లో ఫిక్స్ డిపాజిట్‌గా అందించారు జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్థిక సహాయం అందించిన వారు వెలుదండి జ్యోతి బాస్, పెండ్యాల ప్రభాకర్, పెండ్యాల సదానందం, చింతకాయల మహేందర్, సిద్ద శ్రీధర్, సముద్రాల కట్టస్వామి, కొంపెల్లి నర్సింహరాములు, ఇరుకు రవీందర్, వెల్దండి మధు(ఆర్ఎంపి). పైడిపెల్లి అశోక్, ఆంగోతు మురళి(మెడికల్ స్టోర్), వరంగంటి కుమారస్వామి, ఎగ్గడి సదానందం, కోల సదానందం, ఆరెల్లి ప్రభాకర్, ఆడెపు రవి, కిరణ్, కొమ్ము అశోక్, కొమ్ము కిరణ్, భైరగోని రాజు, కుండే లింగస్వామి, అమ్మ రాజు, చల్లా రాంచందర్ రెడ్డి, అమ్మ రవి, ఎగ్గడి రాజ్ కుమార్(ఆర్ఆర్ డిజిటల్), కోల ప్రభాకర్, పుట్ట భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి గణిత పోటీలకు ఉప్పరపల్లి విద్యార్థి



చెన్నారావుపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త

మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి కాసాని గణేష్ రాష్ట్ర స్థాయి గణిత పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం ఫ్లోరెన్స్ తెలిపారు. జిల్లాలోని దుగ్గొండి మండల కేంద్రంలో రెండు రోజుల పాటు జిల్లా స్థాయి గణిత ఫోరం ఆధ్వర్యంలో ప్రతిభ పాఠాల పోటీలు నిర్వహించారన్నారు. ఇందులో పాల్గొన్న విద్యార్థి గణేష్ అత్యుత్తమ ప్రతిభ చాటారన్నారు. గైడ్ ఉపాధ్యాయులు పర్వత రమణారావు, గొడుగు శ్రీనివాస్‌ల ఆద్వర్యంలో విద్యార్థికి పలు సలహాలు సూచనలు అందించారన్నారు. ఈ మేరకు రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థినిని సోమవారం ఘనంగా అభినందించారు. అలాగే గైడు ఉపాధ్యాయులను ప్రశంసించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎల్లప్పుడు సహకారం ప్రోత్సాహం అందివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమా రాణి, సంతోష్‌కుమార్, బాలాజీ రావు, ఉదయ్‌కుమార్, మాధవి, మమత, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వదూవరులను ఆశీర్వదించిన పిఎసిఎస్ చైర్మన్



నెక్కొండ, డిసెంబర్ 19, ప్రభాతవార్త

నెక్కొండ పట్టణ వాస్తవ్యులు దేవనబోయిన రమ- వీరస్వామిల ద్వితీయ పుత్రుడు దేవనబోయిన వినోద్ యాదవ్ ఆనస వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి నూతన వదూవరులను నెక్కొండ మండల బీఆర్ఎస్ నాయకులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య, నాయకులు తాటిపెల్లి శివకుమార్, కందిక మాణిక్యం, దాసరి శ్రీనివాస్, టౌన్ యూత్ అధ్యక్షుడు బొడ్డుపెల్లి రాజు,, కొయ్యడి శ్రీనివాస్, తోకల రాజు, రవి, వెంకన్న, నర్సయ్య, యూత్ నాయకులు, గంద్రకోటి నరేందర్, మార్క వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ సందర్భంగా నూతన వస్త్రాల పంపిణీ

పోచమ్మమైదాన్, డిసెంబర్ 19, ప్రభాతవార్త

గ్రేటర్ వరంగల్ మహానగరం 23వ డివిజన్ కొత్తవాడలో అందరికీ ఆప్తుడులా కుల మతాలకు అతీతంగా అన్ని పండుగలకు అందరూ నా వాళ్లే అని పదవి ఉన్నా ,లేకున్నా ప్రతి పండగకు డివిజన్లలోని నిరుపేదలకు నూతన వస్త్రాలను బహుకరిస్తూ తోచిన ఆర్థికసహాయాన్ని కూడా అందించడమే లక్ష్యంగా అలవర్చుకున్న గొప్ప



మానవతావాది, మాజీ కార్పోరేటర్ యెలుగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం రాబోయే క్రిస్టమస్ పండుగను పురస్కరించుకుని దాదాపు 20 మంది నిరుపేద వృద్ధ మహిళలకు పట్టు చీరెలు అందించి ముందస్తుగా వారికి క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ క్రిస్మస్ వేడుకలను వారి వారి ఇంట్లో ఘనంగా జరుపుకొని ఆత్మీయతతో కూడిన ఆనందపు వెలుగుల్లో క్రిస్మస్ సంబరాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# టీపీయూఎస్ రాష్ట్ర కోశాధికారిగా లకుం నవీన్ రాజ్‌కుమార్

వరంగల్ ప్రభాతవార్త డిసెంబర్ 19:

తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కోశాధికారిగా లకుం నవీన్ రాజ్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలు ఇటివల హైదరాబాద్ లో జరిగాయి. ఈ ఎన్నికలకు తెలంగాణ రాష్ట్రానికి చెందిన పద్మ శాలి ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరైయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీకీ వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా డిప్యూటి డి.ఈ.ఎం.ఓ అధికారి గా పనిచేస్తున్న శ్రీ లకుం నవీన్ రాజ్ కుమార్ రాష్ట్ర కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర కమిటిలో లకుం నవీన్ రాజ్‌కుమార్ గారికి ప్రాతినిధ్యం కల్పించటం పై వరంగల్ జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కోడెం రవి ప్రకాష్ ఇతర కార్యవర్గ సభ్యులు



హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నవీన్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటిలో ప్రాతినిధ్యం కల్పించుటకు సహకరించిన పద్మశాలి ఉద్యోగులకు రాష్ట్ర కార్యవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియాజేస్తూ , రాష్ట్ర కమిటి ఆదేశాల మేరకు నావంతు సహయ సహకారాలు అందిస్తానని సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.